


## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయండి

వైకుంఠధామం భూముల ఆక్రమణలపై సత్వర చర్యలు చేపట్టండి

అమృత్ స్కీం, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పై దృష్టి సారించండి

అధికారులతో నిర్వహించిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 19, ఆగష్టు 2025 16 పేజీలు



డెంగ్యూతో మృతిచెందిన తనికెళ్ల గ్రామానికి చెందిన పూచపూడి హరిత

డెంగ్యూతో మృతిచెందిన తనికెళ్ల గ్రామానికి చెందిన పెద్ద స్వాతి

# నిద్రమత్తులో.. వైద్యారోగ్య శాఖ

### ఒకవైపు భారీ వర్షాలు.. మరోవైపు సీజనల్ వ్యాధులు

### ఇంకో వైపు చెత్త కంపు

ఖమ్మం,కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలో ఆయా కాలనిలలో డ్రైనేజీ వ్యవస్థ అసవ్యస్థంగా తయారైంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం పలు డివిజన్ లలో ప్రజలు

2 లో..



గత నాలుగు రోజులుగా సాధారణ నుంచి భారీ వర్షాల వల్ల ఒకవైపు సీజనల్ వ్యాధులతో రోగులు మంచాన పడగా, ఇంకోవైపు మున్సిపాలిటీ ల నుంచి మొదలుకొని గ్రామ పంచాయతీల వరకు వీధుల్లో పేరుకు పోయిన చెత్త,మురుగు కాల్వల్లో పేరుకు పోయిన మలిన పదార్థాలు తొలగించే నాధుడు లేక వ్యాధులు వ్యాపించడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని 42 మండలాలు ఖమ్మం జిల్లాలోని ఖమ్మం కార్పొరేషన్ వైరా,సత్తుపల్లి,పెద్దతండా,మధిర, కల్లూరు మున్సిపాలిటీలు....భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు,మణుగూరు,కొత్తగూడెం, అశ్వాపురం మున్సిపాలిటీ లతో పాటు పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం నగర పంచాయతిల్లోనూ పారిశుద్ధం పడకేసింది.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

### ఆరోగ్యశ్రీ సేవలకు బకాయిల మోత

### నెట్వర్క్ ఆస్పత్రులకు రూ.50 కోట్ల మేర బకాయిల పెండింగ్

### నత్త నడక కొనసాగుతున్న ఆరోగ్యశ్రీ సేవలు



2 లో..

# ఆరోగ్యశ్రీ సేవలపై అలుముకున్న.. మేఘాలు

ఖమ్మం, ప్రభాతవార్త : అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆరోగ్యశ్రీ సేవలకు నీలి మేఘాలు అలుముకుంటున్నాయి. బడుగు ,బలహీన, మధ్యతరగతి వర్గాలకు ప్రాణవాయువు గా కొనసాగుతున్న ఈ సేవలు నానాటికీ సన్నగిల్లి పోతున్నాయి. ఖమ్మం జిల్లాలో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు దాదాపు 13 నెలల కాలంగా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించకుండా కాలయాపన చేయడమే ప్రధాన కారణంగా మారింది. డాక్టర్లు తమ సొంత ఖర్చుతో బాధితులకు వైద్య సేవలు ఆపరేషన్లు చేస్తూ వస్తున్నారు. 13 నెలల కాలానికి దాదాపు 50 కోట్ల మేర జిల్లాకు బకాయిల రూపంలో డబ్బులు చెల్లించాల్సి ఉండగా కేవలం మూడు వారాలకు మాత్రమే జిల్లా మొత్తానికి సుమారు మూడు కోట్లు చెల్లించి చేతులు దులుపుకోవడం తీవ్ర చర్చనీ అంశంగా మారింది.

ఆపరేషన్ల ఖర్చులు, కరెంట్ బిల్లు ,సిబ్బంది వేతనాలు, భవనాల అద్దెలు ఎలా చెప్పుకుంటూ పోతే ప్రతి నెల భారీగానే ఖర్చు వస్తుంది. కానీ ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సిన ఆరోగ్యశ్రీ బిల్లులు మాత్రం మంజూరు చేయకపోవడంతో నెట్వర్క్ ఆసుపత్రుల నిర్వాహకులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు కీలకమైన మంత్రులు ఉన్నా కూడా ఆరోగ్య సేవలపై సరైన దృష్టి కేంద్రీకరించకపోవడం నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ సేవలు భవిష్యత్తులో అందుతాయో లేదో అనే ఆందోళనలో



యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు

ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు..

రైతులు ఆందోళన చెందవద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

యూరియా లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్

# యూరియా సరఫరాపై.. దృష్టిసారించాలి

9వ పేజీలో...

# గోదారమ్మ.. దోబూచులాట



-40 అడుగులకు చేరువలో నీటి ప్రవాహం

-నేడు మధ్యాహ్నంలోపు స్వల్పంగా తగ్గుముఖం

-ఆ తరువాత మరో రెండు అడుగులు పెరిగే అవకాశం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి అనుబంధ నదులు పొంగి ప్రవాహిస్తున్నాయి.

2వ పేజీలో...

# నిద్రమత్తులో వైద్య ఆరోగ్యశాఖ

**(మొదటి పేజీ తరువాయి..)**

రోగాల బారిన పడుతున్నారు.పరిసరాల పరిశుభ్రతపై అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడంతో, ఉమ్మడి జిల్లాను అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. నిరంతరం కురుస్తున్న వర్షాల వల్ల మురుగునీరు రోడ్లపై చేరి,పరిసరాలలో వ్యాధులు విజృంభిస్తున్నాయి. దోమల ఉధృతితో మలేరియా, డెంగ్యూ, నీటి కాలుష్యంతో డయేరియా, కామెర్లు, వైరల్ జ్వరాలు లాంటి సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి.రెండేళ్ల నుంచి జిల్లాలో డెంగ్యూ జ్వరాలతో జనం బాధ పడుతున్నారు.ప్రధానంగా అపరిశుభ్రత పరిసరాలు ఓపెన్ నాళాలు,మురుగు నీరు నిల్వతో ఈవ్యాధులు అలుముకున్నాయి.వ్యాధుల వల్ల మూత్ర పిండాలు,కాలేయాన్ని రక్తనాళాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని మెదడుపై సైతం ప్రభావం చూపి కోమాలోకి వెళ్లే ఆస్కారం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.డెంగ్యూ జ్వరం సోకిన రోగుల్లో రక్త కణాల సంఖ్య పడిపోయి ప్రాణ నష్టం జరుగుతోంది.కొనిజ ర్ల మండలం తనికెళ్ళ గ్రామంలో వారం రోజుల వ్యవధిలో డెంగ్యూ వ్యాధి సోకి కూచిపూడి హరిత(35),తద్దె స్వాతి(19) మృతి చెందారు.తీవ్ర జ్వరం రావడంతో ఖమ్మంలోని ప్రైవేట్ దవాఖానలో చేరారు.పరిస్థితి విషమించడంతోడాక్టర్ల సూచన మేరకు...హైదరాబాద్ లోని ప్రముఖ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం చేర్పించారు.లక్షలు రూపాయలు ఖర్చు ఐనప్పటికీ డెంగ్యూ వ్యాదితో వారిరువురు చనిపోయారు.అలాగే వైద్యారోగ్య,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ,సిబ్బంది మధ్య సమన్వయం లోపించి వ్యాధులు ప్రభాలుతున్నాయి.వివిధ కాలనీలు ,గ్రామాల్లో ఫాగింగ్,బ్లీచింగ్ చేయడం,నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకపోవడంతో పాలకవర్గాలు లేక పారిశుద్ధం పడకేసింది.మండలాల్లో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి మొదలుకొని ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం ఏరియా ఆసుపత్రులు సైతం రోగులతో కీటకీటలాడుతున్నాయి.ఇన్ పేషెంట్ లకు పడకలు లేకపోవడంతో గచ్చుపైనే పడుకోబెట్టి గ్లూకోజ్ బాటిల్ లు ఎక్కిస్తున్నారు.

**ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ**

ఇదిలా ఉండగా సీజనల్ వ్యాధుల బారిన రోగులు పడటంతో ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ సైతం రోగులతో నిండి పోయాయి.ఈ పరిస్థితులను తమకు అనుకూలంగా మల్చుకుంటున్న కొందరు డాక్టర్లు అవకాశంగా మార్చుకున్నారు.

వివిధ రకాల పరీక్షల పేర్లతో రోగులను పట్టి పీడిస్తున్నారు.మెడికల్ షాపుల్లో సైతం అధిక రేట్లకు మందులను విక్రయిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు.మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచరించడంతో జిల్లాలోని ప్రజల్లో మరింత భయాందోళన నెలకొంది.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయండి

**మధిర ఆగస్టు 18 ప్రభాతవార్త**

మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మున్సిపల్ ఉన్నతాధికారులతో మధిర పట్టణ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సంబంధించి మధిర పట్టణ ప్రజలకు సవివరంగా తెలియజేయాలని, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని సూచించారు.నెలకు ఒకసారి మున్సిపల్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సి), ప్రతి 15 రోజులకు సీఈ స్థాయి అధికారులు విధిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. నాణ్యతతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రగతికి సంబంధించి ప్రతి వారం, 15 రోజులు, నెల రోజులు వ్యవధిలో టార్గెట్ లు నిర్దేశించుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మమైన ఈ ప్రాజెక్టు పనులపై తరచూ సమీక్ష చేస్తానని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. వైకుంఠధామం లో జరుగుతున్న పనులను డిప్యూటీ సీఎం సమీక్షించారు. వైకుంఠధామం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పనులపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వైకుంఠ దామం తరహాలో మధిర వైకుంఠధామం నిర్మాణం జరగాలని ఆదేశించారు.మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలి తప్ప రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. మధిర మున్సిపల్ నూతన భవన నిర్మాణ ప్రణాళికలు, ఎలివేషన్ పనుల పైన సమీక్షించారు పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, జాలిముడి నుంచి మధిర పట్టణానికి తాగునీటి సరఫరా పనులకు సంబంధించిన అంశాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతున్నప్పటికీ స్వల్ప అంతరాయాలు కూడా లేకుండా భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాలిమూడి నుంచి మధిర పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రణాళికలు రూపొందించినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి పనులను పర్యాటక, మున్సిపల్, రోడ్లు భవనాలు ఈ మూడు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ట్యాంక్ బండ్, ఇతర నగర సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ. టికే శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, డి ఈ నరేష్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గోదావరమ్మ దోబూచులాట

**(మొదటి పేజీ తరువాయి..)**

అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి వరద ఉధృతంగా ప్రవాహించడంతో గోదావరి వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో 32.80 అడుగుల ఎత్తులో 5,29,708 క్యూసెక్కుల నీటి ప్రవాహం దిగువకు విడుదల కాగా సోమవారం మధ్యాహ్నం 1 గంటకు 36.50 అడుగులకు చేరింది. అదేవిధంగా 3 గంటల సమయంలో 37 అడుగులకు చేరుకోగా, 3 గంటల సమయంలో 37.10 అడుగులకు చేరింది. సాయంత్రం 4 గంటలకు 37.50 అడుగులకు చేరుకోగా, 5 గంటల సమయంలో 37.70 అడుగులకు, 6 గంటలకు 38 అడగులకు, 7 గంటలకు 38.20 అడుగులకు, 8 గంటలకు 38.30 అడుగులకు చేరి 7,32,176 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల అవుతుంది. కాగా 9 గంటలకు 38.50 అడుగులకు చేరి అదే ప్రవాహంలో తటస్థంగా ఉంది. గోదావరి నది ఎగువన గల కాళేశ్వరం, పేరూరు వద్ద గోదావరి ఇప్పటికే తగ్గుముఖం పట్టడంతో సదరు ప్రాజెక్టుల గేట్లను మూసివేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వస్తున్న



వరద నీరు తాలిపేరు నది ద్వారా గోదావరిలో కలుస్తున్నాయి. కాగా తాలిపేరు ప్రాజెక్టు వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల సమయంలో 23,105 స్యూసెక్కుల వరద నీరు గోదావరిలో కలిస్తుంది. ఈ తరుణంలో సోమవారం రాత్రి సమయానికి మరో అడుగున్నరకు చేరి మంగళవారం మధ్యాహ్నంలోపు స్వల్పంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని, మరలా ఎగువన వర్షాలు కురిస్తే మరో రెండు అడుగులు గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వస్తున్నారు. ఇప్పటికే పరివాహక ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేయడంలో పలు శాఖల అధికారులు నిమగ్నమయ్యారు. విస్తృతంగా ముంపుకు గురయ్యే ప్రాంతాలను సందర్శించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు వ ఖ ం చ్ ం కొ చ్చి నా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు ప్రజలకు సూచించారు. గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిస్‌లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్‌డ్రీల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మైక్‌ల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. గోదావరి వీడియోలు చిత్రీకరించడానికి వచ్చిన యువత అతుత్సాహం ప్రదర్శించి లేని పోని ప్రమాదం కొనితెచ్చుకోకుండా సీఐ నాగరాజు పటిష్ట నిషేధ ఆజ్ఞలు విధించారు.

# ఆరోగ్యశ్రీ సేవలపై అలుముకున్న మేఘాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజలు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కీలకమైన శాఖలు అన్నీ కూడా ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రుల వద్ద నే ఉన్నాయి. ప్రభుత్వాన్ని చక్రం తిప్పగలగే నాయకులు ఉన్నా కూడా ఖమ్మం జిల్లాకు రావలసిన ఆరోగ్యశ్రీ బకాయిలను త్వరితగతిన మంజూరు చేయలేకపోవటం ఈ సేవలు ఏ మేరకు ముందుకు సాగుతాయో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెట్వర్క్ ఆస్పత్రుల నిర్వాకులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాలని ప్రయత్నం చేసినప్పటికీ వారిని బుజ్జగించి కొంతకాలం వేచి ఉండాలని బాకీ పడిన డబ్బులను ఒకేసారి వేస్తామని చెప్పి కేవలం మూడు వారాలకు మాత్రమే బకాయిలు చెల్లించటం వారిలో నిరాశ ఎదురయింది. సొంత ఖర్చులు పెట్టుకొని వైద్య సేవలు చేయలేమని ఈ సేవలు చేయటం కంటే మానివేయటమే మంచిదనే అభిప్రాయానికి వస్తున్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే నెట్వర్క్ ఆస్పత్రులకు చెల్లించాలని లేనిపక్షంలో ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి ఆనాటి దివంగత ఆరోగ్యశ్రీ సృష్టికర్త కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ఆరోగ్యశ్రీ సేవలు నిరంతరాయంగా కొనసాగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా**

**ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**

**15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు**


**యూరియా సరఫరాపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు18, ప్రభాతవార్త :**

జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు.రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు.యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలంలో యూరియా కొరత లేదు

**రైతులకు అందుబాటులో**
**యూరియా**
**అన్నదాతలు మోతాదుకు మించి**
**పంటలపై యూరియాను వాడొద్దు**
**అపోహలకు లోను కావద్దు**
**యూరియాను**
**వినియోగించకుండా ఇండ్లలో**
**నిల్వ ఉంచి కొరతను**
**సృష్టించవద్దు**
**కామేపల్లి ఏ వో బి.తారా దేవి**



**కామేపల్లి, ఆగష్టు 18 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలంలో ఎరువుల దుకాణాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి తనిఖీ చేశారు.గోదాములలో ఉన్న ఎరువులు,స్టాకు రిజిస్టర్లు, స్టాకు బోర్డులు ,బిల్ బుక్కులు పి.ఓ.స్ మిషన్ లలో ఉన్న స్టాక్సనుల ను ఈ సందర్భంగా తనిఖీ చేశారు.అనంత రం ఆమె మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని తెలిపారు.తప్ప నిసరిగా రైతులు ప్రస్తుతం తమ పంటల కు సరిపడా మోతాదు ప్రకారమే యూరియా వాడకం చేసుకోవాలని, యూరియా దొరకదని అనవసరంగా అపోహలు పెంచుకొని ఉపయోగించకోకుండా ఇండ్లలో స్టాక్స్ పెట్టుకోరాదని సూచించారు.దాని వల్ల ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందన్నా రు.అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇండ్లలో నిలువ పెట్టుకోరాద ని ,మండలానికి సరిపడా యూరియా వస్తూ ఉన్నదని తెలిపారు.అందుబాటులో ఉన్నదని దీంతో రైతులు ఎక్కడ కూడా యూరియా లేదు అనే భావనకు గురి కావద్దని పంటలకు సరి పడా యూరియా ని మోతాదు ప్రకారం వాడుకోవాలని కోరారు.నానో యూరియా,నానో డిఏపి వాడకం పై వ్యవసాయ శాఖ ద్వారా అవ గాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.నానో యూరియా,నానో డిఏపి వాడకం పై అవగాహన పెంచుకొని పంట లకు వాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో సొసైటీ సీఈవో గాదె నాగయ్య,ప్రై వేట్ డీలర్లు కట్ట కిషోర్,కొయ్య వెంకటేశ్వ ర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్లు గడువు పొడిగింపు

**నర్సంపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త**



ఆగస్టు 30డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 20252026 డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పొడగింపు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కోఆర్డినేటర్ డాక్టర్ వి పూర్ణచందర్ సోమవారం సమావేశంలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజు తో యూనివర్సిటీ అందిస్తున్న గ్రూపులు బీఏ బీకాం బీఎస్సీ. కోర్సులు చదివేందుకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. మరియు సమత ఫ్రీ షిప్ ద్వారా. ఆదివాసీలు, ఆదిమ తెగలు, ట్రాజెండర్లు శారీరక వికలాంగులకు ఉచిత విద్య అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్హతలు రెగ్యులర్ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, రెండు సంవత్సరాల ఐటిఐ, డిప్లమా, ఉత్తీర్ణులైన వారు అడ్మిషన్ తీసుకోవాలన్నారు వెబ్ సైట్లులో సంప్రదించాలన్నారు, అలాగే, రెండవ సంవత్సరం మూడో సంవత్సరం ట్యూషన్ ఫీజు ఆగస్టు 30 వరకు చివరిది అని తెలిపారు ఇతర వివరాలకై స్టడీ సెంటర్ శరవాణి మొబైల్ నెంబర్ 7382929577ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది కే నరేష్, బి శివ, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు

**నర్సంపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త**



బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాఖాల రోడ్డు సెంటర్‌లో సర్వాయిపాపన్న విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సోల్తి సారయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పుల్లూరు స్వామి, పంజాల రాజు, సోల్తి సాంబయ్య, గండు రవి, వేముల సాంబయ్య, మచ్చిక రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయిపాపన్న అనగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని పాపన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా జన గామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

**దుగ్గొండి, ఆగష్టు 18, ప్రభాతవార్త**

సీపీఎస్‌ను రద్దు చేయాలని పిఆర్‌టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి వాంకుడుతో వీరన్ననాయక్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పిఆర్‌టియు టిఎస్ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించే శాంతియుత మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె అహ్మద్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, ఉపాధ్యయులు తిరుపతిరెడ్డి, దివ్య, స్వప్న, నాగిరెడ్డి, రవి, అరుణ్, రాజుగౌడ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధించాలి

**దుగ్గొండి, ఆగష్టు 18, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుగుణంగా సులభరీతిలో బోధిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల విద్యాశాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం బోధన ఉపకరణాల మండల స్థాయి మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మెలుకువలు పాటించి విద్యార్థులకు బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, భద్రమ్మ, డిఆర్‌పిలు రఘుపతి, రామకృష్ణ, శ్రీవిద్య, సాంబయ్య, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**దుగ్గొండి, ఆగష్టు 18, ప్రభాతవార్త**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు ప్రతి ఇంటికి వెళ్లి టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచ్చివడపోసిన నీరు త్రాగాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్‌ఎం కత్తి సరస్వతి, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త**



సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట గౌడ సంఘం కార్యాలయం ఆవరణంలో మోకుదెబ్బ మండల అధ్యక్షుడు గోడిశాల మల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. గౌడ కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి పాపన్న ఎంతో కృషి చేశాడన్నారు. బహుజనుల హక్కుల కోసం చేపట్టిన పోరాటం మరిచిపోలేనిదన్నారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్యగౌడ్, మంద యాకయ్యగౌడ్, గోడిశాల సురేందర్‌గౌడ్, దొంతి శ్రీనివాస్‌గౌడ్, బొనగాల రమేష్‌గౌడ్, సాంబయ్యగౌడ్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల్లి హైస్కూల్‌లో కృత్యమేళ కార్యక్రమం

**చెన్నారావుపేట, ఆగష్టు 18, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అభ్యాసన కృత్యమేళ కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి కృత్యమేళలో విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబీట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో శ్రీవాణి వాటిని ఆసక్తిగా తిలకించారు. అలాగే వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే ఇలాంటి కృత్యమేళ చేయడం ఎంతో మంచిదన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఇలాంటి ఎగ్జిబీట్లను రూపొందించవచ్చన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎగ్జిబీట్స్ రూపొందించడంలో సలహాలు సూచనలు అందివ్వాలన్నారు. కాగా మండల స్థాయిలో విజేతలకు త్వరలో జరిగే జిల్లా స్థాయి కృత్యమేళ కార్యక్రమంలో పాల్గొంటారని ఎంఈవో సరళ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల హెచ్‌ఎంలు ప్రభాకర్‌రావు, అబ్జర్వర్లు సంతోష్, హరి, అనిత, భద్రయ్య, ఈర్య, వెంకన్న, కట్టస్వామి, నర్సింహారెడ్డి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**-సిఐ నాగరాజు**

బూర్గంపహాడ్ ఆగస్టు 19, ప్రభాతవార్త: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు కు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పాల్వంచ ఇంచార్జ్ సీఐ నాగరాజు అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు తెలియ జేశారు. విగ్రహాల ఏర్పాటు స్థలం ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు నిమజ్జనం చేసే తేదీ నిమజ్జనంకు ఉపయోగించే వాహనం, లైసెన్స్ కలిగిన డ్రైవర్, వాహనం సి బుక్కు వివరాలు పోలీస్ స్టేషన్లో సమర్పించాలని ఎన్ని రోజులు విగ్రహ ఏర్పాటు చేస్తున్న విషయం తెలియ పరచాలని నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏదైనా ఘటనలు జరిగితే కమిటీ సభ్యులదే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పోలీసుల కు సహకారం అందించాలని లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ మేడా ప్రసాద్, ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్, మండలంలో గ్రామాల వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

**-బూర్గంపహాడ్ తహసిల్దార్ కె.ఆర్.కె.వి.ప్రసాద్**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపాడు మండలంలో భారీ వర్షాలు నేపథ్యంలో గోదావరి వాగులు వంకలు కాలవలు పొంగి ప్రవహిస్తున్నాయని, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని బూర్గంపాడు తహసిల్దార్ కె.ఆర్.కె.వి.ప్రసాద్ సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకి ఎవరూ రావద్దని, ఎవరైనా ప్రమాదంలో ఉంటే స్థానిక అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులందరూ 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. గోదావరి, చెరువులు, నీటి కుంటల వద్ద, ప్రజలు ఎవరు చేపలు పట్టేందుకు వెళ్ళవద్దని సూచనలు చేశారు. మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా ఏ ఇబ్బందులు ఎదురైన అధికారులకు సమాచారం అందించాలని బూర్గంపాడు తాసిల్దార్ కె.ఆర్.కె.వి.ప్రసాద్ తెలిపారు.

## కొండరెడ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : అశ్వారావుపేట పాతరెడ్డిగూడెం గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సోమవారం భద్రాచలం ఐటిడిఏ లో జరుగుతున్న ప్రజాదర్బార్లో పీఓకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ .. పాత రెడ్డిగూడెం కొండరెడ్లకు ఉండటానికి నిలువ నీడ లేకుండా పోతుందని ,అధికారుల చుట్టూ కొన్ని వారాల తరబడి తిరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని వాపోయారు. వారు నివాసం ఉంటున్న ఇల్లు అశ్వారావుపేట మండలం పాత రెడ్డిగూడెం ఇల్లు మొత్తం బీటలు భారీ పెచ్చుగాడుతూ, ఏ రాత్రి పూట కూలి మీద పడుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. కావున సంబంధిత అధికారులు స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేట్ల భారతి, బొమ్మల తిరుపతమ్మ, వేట్ల కృష్ణవేణి, చెల్లెమ్మ, ఉమ్మల పార్వతి, వేట్ల సరోజిని, ఉమ్మల గోపిరెడ్డి, వేట్ల వెంకటేశ్వర్ రెడ్డి, వై.రమేష్ రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 23న జాబ్‌మేళా

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ నెల 23న బయోకాన్ కంపెనీ హైదరాబాద్‌లో అప్రెంటిస్‌గా పని చేయడానికి జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఐ.టీ.డీ.ఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు 2024 -2025 బ్యాచ్ నుండి ప్రెషర్లు ఎంపిక ప్రక్రియకు అర్హులని, బియస్సి, కెమిస్ట్రీ యమ్ యస్ సి. కెమిస్ట్రీ/ డిప్లొమా కెమికల్/ బిటెక్ కెమికల్ చదవి ఉండవలెనని,సంవత్సర కాల అప్రెంటిస్ శిక్షణకు గాను నెలకు రూ.10వేల స్టైఫండ్ ఇవ్వబడునని ఆయన తెలియజేశారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లుతో ఈ నెల 23న ఉదయం 09.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణం లో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరుకాగలరని సూచించారు. పూర్తి సమాచారం కొరకు 9063839994,6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## ఇద్దరు పిల్లలతో వివాహిత అదృశ్యం



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్‌కాలనీకు చెందిన జొన్నాడ మాధవి తన ఇద్దరు ఆడపిల్లలతో అదృశ్యమైనట్లు సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు ఫైల్ అయ్యింది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ... మాధవి అనే వివాహిత తన ఇద్దరు కూతుర్లు అయిన 13 సంవత్సరాలు గల రమ్యశ్రీ, 11 సంవత్సరాలు గల స్వర్ణశ్రీలతో తన తోటి కోడలికి ఆధార్‌కార్డులు చేయించి వస్తానని బయటకు తీసుకుని వెళ్ళి అదృశ్యమైంది. దీంతో మాధవి తండ్రి మారేష్ ఫిర్యాదు మేరకు అదృశ్యమైన కేసు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి అన్వేషిస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ వెల్లడించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం పట్టణం మొత్తం వర్షపు నీరు కారణంగా, డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లటం ద్వారా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రతి కాలనీలో జ్వర పీడితులు ఉన్నారని, పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజారోగ్యం బాగు చేయాలని, వర్షాల కారణంగా అన్ని వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని, కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయిన కారణంగా మురుగునీరు పోవడం లేదని, అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుధ్యం పనులు నిర్వహించాలని కోరారు.

## ఏకలవ్య మోడల్ పాఠశాలలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షి యల్ స్కూల్లో నందు నర్సా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు.క్యాంపులో భాగంగా మొత్తం 20 పిల్లలను పరిశీలించి మందులు పంపిణీ చేశారు.ఒక జ్వరం కేసు,మిగిలినవి చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు మందులు ఇచ్చి చర్మ సమస్యలు రాకుండా ఉండడానికి పాటించవలసిన జాగ్రత్తలు సూచించారు. అనంతరం కిచెన్, వాటర్ ట్యాంక్ పరిశీలించి స్కూల్ వైస్ ప్రిన్సిపల్కు సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై పలు అంశాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు ముత్యాలమ్మవారి దేవాలయంలో ఆడపడుచులకు తాంబూలాలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం ఆడపడుచులకు దేవాలయం తరుపున తాంబూలాలు అందించనున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి మంగళవారం రోజున ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి తాంబూలాలు (పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్కలు), ప్రసాదాన్ని అమ్మవారి దర్శనం కోసం దేవాలయం వచ్చే ఆడపడుచులకు అందించనున్నారు. ఈ క్రమంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు. అలాగే దేవాలయానికి వచ్చే భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ గణేష్ మండపానికి పాలకర్ర పూజా కార్యక్రమం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ ఆఫీస్ ప్రాంగణంలో ద్వితీయ సంవత్సరం విద్యుత్ గణేష్ మండప ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ గణేష్ మండలి కమిటీ పాలకర్ర పూజా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. గణేష్ మండప ఏర్పాట్లలో భాగంగా కమిటీ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. గత ఏడాది తొలిసారి ఏర్పాటు చేసిన విద్యుత్ గణేష్ మండపానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఈసారి మరింత విశాలంగా, భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించనున్నామని తెలిపారు. వచ్చే గణేష్ నవరాత్రుల సందర్భంగా విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి భక్తులందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాలని మండలి నిర్ణయించిందని, గణపతి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక ప్రజలు, అధికారులు, భక్తులందరి సహకారం అందాలని కోరారు.



## తూరుబాక గ్రామంలో చోరీ

**-దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో చోరీ జరిగింది. తూరుబాక గ్రామానికి చెందిన జక్కుల నవీన్ తన ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్ళాడు. ఈ క్రమంలో ఇంటి వెనుక భాగంలో కిటికీలు, అద్దాలు పగలగొట్టి దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా లాకర్‌ను తొలగించి బీరువాలో ఉన్న 15 గ్రాముల బంగారం దోచుకువెళ్ళారు. బాధితుడు జక్కుల నవీన్ ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం సహాయంతోసంఘటన స్థలానికి వెళ్ళి ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు బీ.అశోక్ తెలిపారు.

## ఐడీవోసీలో సర్వాయిపాపన్న గౌడ్ జయంతి

### - నివాళులర్పించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం, ఆగస్టు 18 – ప్రభాతవార్త:**

సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతిని ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లలు, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకరంగా సాగే సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వం అందించే ఫలాలను గ్రామస్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పోరిక కరంచంద్, కొక్కిరేణి గౌతమ్, సరిత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, గౌడసంఘం నాయకులు బండి రాజుగౌడ్, రాజయ్య గౌడ్, మోహన్గౌడ్, బండి ప్రసాద్ గౌడ్, బత్తుల సురేష్ గౌడ్, శ్రీనివాస్గౌడ్, మాచర్ల శ్రీనివాస్గౌడ్, పాపిని వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## ఆగస్టు 22 ఛలో ప్రజా భవన్...

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు.




**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి అడ్డాలలో పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి, కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, అజయ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### - పలు సూచనలు చేసిన కొత్తగూడెం ఎస్ఈ మహేందర్



**కొత్తగూడెం, ఆగస్టు 18 – ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కల మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

1. తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్లను తాకవద్దు.
2. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాలను ముట్టుకోకండి. తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకండి.
3. ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి.
4. ఇండ్లలో బట్టలు ఆరవేసే జీ.ఐ దండెము/వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.
5. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు.
6. ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి. వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు.
7. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఆడకూడదు.
8. ఇంటిలోకి వచ్చే లైన్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి.
9. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్కి సమాచారం ఇవ్వండి.
10. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్తంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.
11. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీస్ వైరును మాత్రమే ఉపయోగించండి.
12. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది.
13. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.
14. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకోకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.
15. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సంప్రదించాలని కోరారు.

## ఈ నెల 22న మందలపల్లిలో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఉదయం 8గంటలకు దమ్మపేట మండలంలోని మందలపల్లిలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటల్ స్కూలు గ్రౌండ్స్లో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ను నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహీధర్ తెలిపారు. ఈ ఎంపికల 14 ,16 ,18, 20 సంవత్సరాల లోపు బాలబాలికలకు 60, 100, 400, 1500 మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంపు, షాట్ పుట్, ట్రైయాతలాన్ అంశాలలో పోటీలు ఉంటాయని. ఈ పోటీలలో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేస్తామని, ప్రతిభ చూపినవారిని ఆగష్టు 30వ తేదీ మహబూబ్ నగర్లో జరుగు రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్కు పోటీలకు పంపుతామని ,కావున జిల్లా లోని అథ్లెట్లు ఈ నెల 22న ఉదయం 8 గంటల కు మందలపల్లిలో సోషల్ వెల్ఫేర్ స్కూలు ఫీజికల్ డైరెక్టర్ గోపాల్-9505898280 కు రిపోర్టు చేయాలని, వివరాలకు జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్-8328616737 ను సంప్రదించాలి తెలిపారు .




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి..

### - ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి..

### - జిల్లా ఎస్పీ రోహిత్రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 18 – ప్రభాతవార్త:**



జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వాహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

...గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు:..

– గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే.

– ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

– నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు,

– ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.

– మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.

– సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.

– మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.

– అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక, నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

– గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.

– మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

– సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# దీర్ఘాయుష్మాన్ భవ..

- మానవత్వం కలిగిన మనసుకు నిండు నూరేళ్లు వర్ధిల్లండి
- మంచి మనసుకు మదినిండా నీరాజనం
- కొల్లిఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పన చౌదరి పుట్టినరోజు వేడుకలు
- 20 మంది గర్భిణీలకు ఘనంగా శ్రీమంతాలు
- ముఖ్య అతిథులుగా కల్పనా చౌదరి, సీడీపీవో లక్ష్మీప్రసన్న





పాల్వంచ టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:

సమాజ సేవలు తనకంటూ ఒక ప్రాముఖ్యతను సంపాదించుకున్న మృదుస్వభావి మనసున్న మహారాణి, అన్ని వర్గాల ప్రజలకు ఆపద అంటే నేనున్నానంటూ వెన్నంటూ ఉన్న మహోన్నతమైన వ్యక్తి పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం పరిధి రైతు వేదిక బంజారాలో కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పుట్టినరోజును పురస్కరించుకొని 20 మంది గర్భిణీలకు శ్రీమంతాలు చేపట్టడం ఎంతో గర్వించదగినదని ఐసిడిఎస్ పాల్వంచ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీప్రసన్న కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజ సేవలో సొంత లాభము కొంత మానుకొని పొరుగువారికి చేయూతను అందించాలని దృఢ సంకల్పంతో కల్పన చౌదరి అందిస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఆకాంక్షించారు. ఎవరికి కష్టం వచ్చినా ఆపదలో అక్కగా ఆత్మీయురాలుగా తన వంతు సమాజ బాధ్యతను నెరవర్తిస్తున్న కల్పనా చౌదరి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అష్ట ఐశ్వర్యాలతో భగవంతుని ఆశీస్సులతో కలకాలం సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉల్వనూరు సెక్టార్ సూపర్వైజర్ మాధవి, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్వాడి టీచర్లు, కొల్లి ఫౌండేషన్ వాలంటీర్స్ హరిబాబు ,కవిత, సంధ్య వివిధ గ్రామాలైన మందరికలపాడు, చిరుతన్పాడు ,పెద్ద కలశ, రాళ్లవాగు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:

ఆది దేవుడు గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు గాంధీనగర్ లో ఓం గణేష్ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణాల పనులు సోమవారం కొత్వాల కర్ర పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణేషుని పూజతో అంతా శుభం జరుగుతుందని అన్నారు. నిర్వాహకులు నియమనిష్టలతో నవరాత్రి పూజలు నిర్వహించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు ముగిది శంకర్, పెద్దిని నవీన్, ధసలపురి ప్రశాంత్, ధసలపురి దుర్గా ప్రసాద్, శివ, శశి, ధీరజ్, బి. ఎల్. నవీన్, ఖలీల్, రమేష్, మహేష్, ప్రాంత పెద్దలు కొత్తపల్లి సోమయ్య, నందిగామ జయరాజు, వెంకన్న, పెయింట్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు అలెక్స్ పాల్గొన్నారు.

# ఐకమత్యంతో శాంతియుతంగా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించండి



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 18 – ప్రభాతవార్త:

ఐకమత్యంతో శాంతియుతంగా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించాలని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్. ఈరోజు లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో జరిగిన గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండప నిర్మాణానికి జరిగిన కర్ర ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఐకమత్యంతో శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవాలని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం మహిళలు ఉత్సవ కమిటీగా ఏర్పడి నియమనిష్టలతో పూజలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ సుబ్బారావు రాంబాబు కనకరాజు మహిళలు పాల్గొన్నారు.

# దొరలు, జమిందారులు, మొఘలులను ఓడించిన ధీరుడు సర్వాయి పాపన్న



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 18 – ప్రభాతవార్త:

దొరలు, జమిందారులు, మొఘలులను ఓడించిన ధీరుడు సర్వాయి పాపన్న అని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కారుకొండ గ్రామ సమీప సమీపంలో ఆయన విగ్రహన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవ పోరాటానికి ఆయన స్ఫూర్తి అని చెప్పారు. వృత్తిని అవహేళన చేసి అగౌరవంగా వ్యవహరించిన వారిపై ఆయన తిరుగుబాటు చేశారని చెప్పారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నిజమైన చరిత్రకారులను వెలుగులోకి తీసుకొస్తామన్నారు. కులవృత్తుల వారికి సాయంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రధాని మోడీ తీసుకొస్తున్నారని చెప్పారు. రూ.13వేల కోట్లతో 30లక్షల కుటుంబాలకు ఊతమివ్వనున్నారని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి వివరించారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కాకతీయుల తర్వాత బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, గౌడి సంపత్, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి..

- డీఎస్పీ సతీష్ కుమార్





ములకలపల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త:

పెండింగులో ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. పిర్యాదు ఇచ్చే బాధితులపట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు ప్రసాద్, ఏఎస్సై పుల్లారావు సిబ్బంది తదితరులు ఉన్నారు.




# గణేష్ మంటప ఏర్పాటుకు భూమిపూజ



పాల్వంచ టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:

ఈ నెల 27వ తేదీన జరగనున్న గణపతి నవరాత్రి మహోత్సవములకు పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు నాని శర్మ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... ఈ గణపతి నవరాత్రి మహోత్సవమునకు వందిరి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అష్టోత్తర పూజలు, హోమములు ఇవన్నీ కూడా జరుగుతాయి, అలానే ప్రతిభ ఉన్న పిల్లలకి అవార్డ్స్ కూడా అందజేయడం జరుగుతుంది, పాల్వంచ పట్టణం నందు గత 50 సంవత్సరాలు నుండి మొట్టమొదటిసారిగా గణపతి నవరాత్రుల మహోత్సవములు నిర్వహించుట ఘనత వర్తక సంఘానికే చెందుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల కృష్ణమూర్తి, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, పీపుల్స్ ఫుట్వేర్ వెంకటేశ్వర్లు, గర్రె శివ, శ్రీనివాస్, మహేశ్వరి సత్యనారాయణ, సంపత్ కుమార్ మంత్రి, నెమలిపురి ఉపేందర్, పెండ్యాల రాము, కొత్తగుండ్ల కుటుంబరావు, సుబ్బలక్ష్మీ, ప్రవీణ్, పూనాం, రాకేష్, చిరునోముల ప్రసాద్, నాగరాజు, పండు, బండారు శ్రీనివాసరావు, రామకృష్ణ యూసుఫ్, మార్వాడి సోదరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలనలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 18 – ప్రభాతవార్త:



ఈ నెల 21తేదీన జరిగే సి.ఎం. రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్రమంత్రి పొంగులేటి బెండాలపాడు పర్యటనలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ నెల 21 తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం పరిధిలోని బెండాలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంఎల్ఏలు జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, తెల్లం వెంకట్ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లు చంద్రుగొండలో ఇందిరమ్మ గృహప్రవేశం, సిఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బెండాలపాడులో సిఎంచే ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాలను, పైలాన్ నిర్మాణపు పనులను, చంద్రుగొండలో జరిగే బహిరంగ సభ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీడైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పూగంటి గోపాల్ రావు, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతలపూడి రాజశేఖర్, వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి సార్ మేమేమీ పాపం చేసుకున్నాం...

**- కేబుల్ ఆపరేటర్లపై కక్ష సాధింపు చర్యలు ఏంటి...**

**- ఫోల్ట్ ట్యాక్స్‌ను రద్దు చేయాలంటూ డిమాండ్...**

**- రాష్ట్రంలో చింతకానికేనా ఈఈ రూల్స్..**

**- పెను భారంగా మారిన పోల్ టాక్స్**

**- విలేకరుల సమవేశము లో కేబుల్ ఆపరేటర్లు ఆవేదన**



చింతకాని ప్రభాతవార్త:

భట్టి సార్ మేమేమీ పాపం చేసుకున్నాం మా మీద ఎందుకు ఇంత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా చింతకాని మండలానికేనా ఫోల్ టాక్స్ నిబంధనలను జారీ చేయటం ఏంటని ... అటువంటి విధానాలను వెనక్కి తీసుకోవాలని కేబుల్ ఆపరేటర్లు ఫోలో టాక్స్ ను కట్టే విధానం రద్దు చేయాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి దమ్మలపాటి వెంకటేశ్వరరావు కోరారు మండల కేంద్రమైన చింతకానిలో కేబుల్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా దమ్మలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం చింతకాని కొణిజర్ల మండలాలలో మాత్రమే కేబుల్ ఆపరేటర్ ద్వారా పోల్ టాక్స్ కట్టాలని విద్యుత్ శాఖ అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు ఎక్కడలేని జీవోని చింతకాని, కొణిజర్ల మండలాలలో మాత్రమే ఉందని విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని అది మాకు పేనుభారంగా మారిందన్నారు అంతే కాకుండా ప్రభుత్వ జీవో ప్రకారం మాకు ఎటువంటి పోల్ టాక్స్ కట్టొద్దని జీవో ఉందని అయినా గాని విద్యుత్ శాఖ అధికారులు నిత్యం పోల్ టాక్స్ కట్టాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో ప్రభుత్వం టీ ఫైబర్ బ్రాడ్ బాండ్ ద్వారా 350 రూపాయలకే సేవలు ఇంటింటికి అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ముందు పోవాలంటే కేబుల్ ఆపరేటర్ల పై పోల్ టాక్స్ లాంటి పెనుభారం తగ్గించాలన్నారు ప్రస్తుతం విద్యుత్ శాఖ అధికారులు 100 పోల్ టాక్స్ కట్టాలని లేని పక్షంలో కనెక్షన్ తొలగించడం జరుగుతుందని వారు చెప్పటం ఏంటని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవచూపి కేబుల్ ఆపరేటర్లపై ఉన్న పోల్ టాక్స్ ను రద్దు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు కందిమల్ల కృష్ణారావు ,ఇనుకుల అనంతరెడ్డి, తిరుపతి వెంకయ్య ,కోటపాడి రామదాసు దమ్ములపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు..



చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 18 :

ముదిగొండ మండలం పమ్మి నుంచి చింతకాని మండలం నాగులవంచ విద్యుత్ స్టేషన్‌కు అదనపు విద్యుత్ ప్రయోజనం కొరకు 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటును విద్యుత్ ఉన్నతాధికారులు నాగులవంచ గ్రామంలో సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ లైన్ వలన నాగులవంచ, చింతకాని, పందిళ్ళపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు అదనపు విద్యుత్ సౌకర్యం ఈ విద్యుత్ లైన్ ద్వారా ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు. .ఎప్పుడైనా ఖమ్మం నుంచి కానీ ,మధి రనుంచి కరెంటు లో అంతరాయం ఏర్పడితే పమ్మి లైన్ ద్వారా నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుందని వారు తెలిపినారు . ఈ కార్యక్రమంలో ఎస్.ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డి.ఈ నంబూరు రామారావు, భద్ర పవర్ ,ఏ.డీ.ఈలు తిలక్, కిరణ్ చక్రవర్తి , ఏ.ఈలు ఉమామహేశ్వరి, , లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, లైన్ మాన్ రమేష్ కుమార్, కిషోర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మంగమ్మ మృతి

**- పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించిన కుటుంబ సభ్యులు**



మధిర ఆగస్టు 18 ప్రభాతవార్త :

భగవంతుడు శ్రీరామచంద్రుని సేవలో తరిస్తూ నిత్యం ఆయన ధ్యానంలో ఉండే శతాధిక వృద్ధురాలు రమావత్ మంగమ్మ (102) సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. పట్టణంలోని బంజారా కాలనీకి చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజర్, రామభక్త సీతయ్య కళాపరిషత్ ఫౌండర్ రమావత్ బాబ్లా కు ఈమె తల్లి. ఈమె భర్త సీతయ్య కూడా తన తుది శ్వాస విడిచి వరకు శ్రీరామచంద్రుని సేవిస్తూ తరించారని అదే కోవలో మంగమ్మ కూడా భక్తి పారవశ్యంలో ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె పార్థివ దేహాన్ని ఆమె సూచనల మేరకు వైద్య విద్యార్థుల కు ఉపయోగపడే విధంగా మెడికల్ కళాశాల యాజమాన్యానికి అప్పగించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శతాధిక వృద్ధురాలు మంగమ్మ మృతి చెందిన సంఘటనతో పట్టణంలోని ప్రముఖులు ప్రత్యేక సంస్థల బాధ్యులు రాజకీయ పార్టీల నాయకులు ఆమె కార్తీకదీపం సందర్శించి నివాళులర్పించారు.

# బాణాపురంలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 18:

బాణాపురం గ్రామంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముదిగొండ మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మరికంటి శ్రీనివాస్ గౌడ్ మరియు బాణాపురం గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు మరికంటి రామలింగం మాట్లాడుతూ, సర్వాయి పాపన్న తెలంగాణ చరిత్రలో గౌడ సమాజ గర్వకారణం. ఆయన మొఘల్, కుతుబ్‌షాహీ పాలకుల అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి రైతులకు రక్షకుడిగా నిలిచారు. పాపన్న చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శం" అన్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు మరికంటి వెంకటేశ్వర్లు బాబు, సైదులు, లక్ష్మీనారాయణ, రామారావు, వీరబాబు ,లక్ష్మీపతి, సత్యనారాయణ, పిచ్చయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, గౌడ సంఘం సభ్యులు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ వలసలు



**ప్రభాతవార్త ముదిగొండ, ఆగస్టు 18:** ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామం అయ్యగారిపల్లిలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు జరిగాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై 35 కుటుంబాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత వైద్యం, గృహనిర్మాణం, రైతులకు మద్దతు ధరలు, మండలంలో రహదారుల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ శ్రీగిరి సభ్యులు పసుపులేటి దేవేంద్రం, బుల్లెట్ బాబు, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వల్లూరి భద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, జోన్ ఇన్‌ఛార్జ్‌లు తాటికొండ రమేష్, పిల్లుట్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :




సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వైయస్ఆర్, నర్సింహా గౌడ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి ఆశయ సాధన కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలిదుర్గా రావు గౌడ్ అన్నారు. యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాబిన్ హుడ్ అని తన జీవిత మొత్తం సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన ధీరుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, చట్టాలు లేని సమయంలోనే సమానత్వం , హక్కుల కోసం పోరాడిన యోధుడు అని అన్నారు. దాదాపు 12,000 మందితో సైన్యం కూడగట్టి గెరిల్లా యుద్ధ వ్యూహాలతో జమీందార్లు, సుబేదార్లపై దాడులు చేసి, దోపిడీ సొమ్మును పేదలకు పంచాడు అని ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి, కోశాధికారి గాలి రాము గౌడ్, టీడీపీ నాయకులు నందమూరి సత్యనారాయణ, గౌడ సంఘం నాయకలు బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీనివాసరావు, టేకులపల్లి సంభయ్యా, బొబ్బిళ్ళ నరసింహా రావు, కృష్ణయ్య, అంజి, ధర్మ, పవన్, రాము, మల్లేష్, వెంకటేష్, శ్రీకాంత్, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కొట్టుకుపోయిన పత్తి, వరి చేను

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి**

**- వాగు ఉధృతి ధాటికి విరిగిన విద్యుత్ స్తంభం**



బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలో గల చిన్న బీరవల్లి రెవిన్యూ ఉన్న వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ భూములు వాగు ఉధృతికి వరి చేను పత్తి చేలు నీట మునిగి రైతులకు అపార నష్టం కలిగింది నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులు పరిశీలించి తగు నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని చిన్న బీరవల్లి గ్రామ ప్రజలు కోరుచున్నారు చిన్న బీరవల్లి వాగు ఉధృతికి విద్యుత్ మోటార్స్ సంబంధించిన విద్యుత్ స్తంభం విరిగిపడింది అట్టి స్తంభాన్ని కరెంటును పునర్ధరించవలసిందిగా విద్యుత్ శాఖ వారిని గ్రామ ప్రజలు కోరుచున్నారు.



# పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద ఉధృతంగా గోదావరి

- దుమ్ముగూడెంలో భారీ వర్షం
- పర్ణశాలలో నీటమునిగిన సీతమ్మవారి నారచీరల ప్రదేశం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఉధృతంగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతుంది. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద గోదావరి ఉధృతంగా పెరిగింది. దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద సోమవారం సాయంత్రం 18 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. ఇదిలా ఉండగా ... సోమవారం దుమ్ముగూడెం మండలంలో భారీ వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం హస్తవ్యస్తంగా తయారైంది. మండలంలోని అనేక వాగులు, వంకలు పొంగి ప్రవాహిస్తున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతవాగు ఉధృతంగా ప్రవహించడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటమునిగింది. దీంతో ఆ పరిసర ప్రాంతాలు, సీతమ్మవారి విగ్రహం శ్రీరాముని రాతి సింహాసనం నీట మునిగాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు ప్రజలకు సూచించారు. గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో దుమ్ముగూడెం గ్రామం వద్ద కరకట్టకు ఉన్న స్లూయిస్‌లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. స్లూయిస్ ద్వారా గోదావరి నీరు గ్రామంలోకి ప్రవేశించకుండా ఇసుక బస్తాలను అమర్చి పటిష్ట పరిచారు.









# ఇల్లందులో మంత్రి పొంగులేటి సుడిగాలి పర్యటన..

- ప్రతి హామీని నెరవేరుస్తాం..
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

**ఇల్లందు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఇల్లందులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో ప్రజల ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. రూ.6 కోట్లతో మేడికుంట రాంచంద్రపురం బ్రిడ్జి, రూ.1.56 కోట్లతో జెకె కాలని మినీ స్టేడియం ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు లైటింగ్, రూ.3.06 కోట్లతో లలితాపురం రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అభివృద్ధి పనులలో అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఇప్పటికే ఉచిత బస్సు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, రైతు ఆత్మీయ భరోసా, రూ. 500 బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు అవసరాన్ని బట్టి మరో 1,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో పార్టీకి ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జీతేష్ వీ. పాటిల్, డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, రవీందర్, ఎస్ఐ హసీనా, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎస్. కె. జానీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో..

మండలంలోని రాంపురం, తడికలపూడి, పెట్రాంచలక, కిష్టారం గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జి, బీటీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు శంకుస్థాపనలు చేశారు.

## ఘనస్వాగతం పలికిన ప్రజలు..

బ్రిడ్జి, బీజీ రోడ్డు పనులు మంజూరు కాక దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడ్డ ప్రజలు ఆ పనులు మంజూరై శంకుస్థాపనలకు నోచుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. గజమాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు. హారతులు, పూలతో ముంచెత్తారు. టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పల్లెదావఖానా...? త్రాగుబోతుల అడ్డానా.?

- తలుపులు తెరిచేదెప్పుడో తెలియని దుస్థితి...
- కంటికి కనిపించని పల్లె వైద్య అధికారుల సేవలు..
- చీకటి కార్యకలపాలకు అడ్డాగా మారిన సబ్ సెంటర్ అంటూ విమర్శలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 18:**

నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వారికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వాలనే సంకల్పంతో ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె దావఖానా లను ఏర్పాటుతోపాటు భవనాల ను నిర్మించడం జరిగింది. కానీ మండలంలో ఉన్నటువంటి పల్లె దావఖన లో వైద్య సేవలు అందించే యంత్రాంగం పట్టుమని రెండు గంటలు ఉండే పరిస్థితి లేకుండా పోయింది. మరి కొన్ని చోట్ల పల్లె వైద్యులు కంటికి కనిపించని పరిస్థితి ఒక భాగమైతే ఇదే అదునుగా భావించిన ఆకతాయిలు నిత్యం పల్లె దవఖానలో చీకటి కార్యకలాపాలు సాగించడమే కాకుండా తాగుబోతుల నిలయంగా



మార్చిన దుస్థితి నెలకొందన్న విమర్శలు ప్రజలు చేయడం గమనార్హం. ఇందుకు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామం పల్లె దావఖానాలో చోటు చేసుకుంటున్న సంఘటనలే ప్రత్యక్ష ఉదాహరణ... వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో పల్లె దవఖాన తాగుబోతులకు నిలియంగా మారింది అనటంలో సందేహం లేదనిపిస్తుంది. ఈ పల్లె దవఖానాలో ఎంబిబిఎస్ అర్హత కలిగిన పల్లె వైద్యుడు , ఒక ఏఎన్ఎం ఇద్దరు ఆశ కార్యకర్తలు పని చేస్తున్నారు అనేది రికార్డులో ఉంది కానీ ఇక్కడ మాత్రం అలాంటి ఏమి జరగకుండానే వైద్యులు ఎక్కడున్నారో తెలియదు... ఎప్పుడు వస్తున్నారో లేదో తెలియదు ..వస్తే అలా వచ్చి ఇలా వెళ్తున్నారేమో తెలియదుగాని కనీసం వాళ్ళు చేసే వైద్య సేవలు గాని వాళ్ళు వచ్చిన దాఖలాలు గాని కంటికి కనిపించని పరిస్థితి నెలకొంది. వాస్తవానికి ఇప్పుడు కురుస్తున్న భారీవర్షాలకు పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న తరుణంలో నిత్యం పల్లె దావఖన లో ఉంటూ ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య స్థితిని తెలుసుకొని ఒకవేళ ఎవరికైనా జ్వరాలు వస్తే పరీక్షలు చేసి వారికి వైద్య సేవలు అందించాల్సిన గురుతర బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ పై ఉంది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యాల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి కానీ అలా ఏమి ఇక్కడ జరగటం లేదన్న ఆక్షేపణలు ప్రజల నుండి విన వస్తున్నాయి. అసలు పల్లెదవాఖన తలుపులు ఎప్పుడు తెరుచుకుంటాయో ఎప్పుడూ మూస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఇక్కడ పనిచేసే వైద్యులు ఎప్పుడు వస్తారో కూడా తెలియని పరిస్థితి దాపురించిందని వారన్నారు ఇదే అదునుగా భావించిన ఆకతాయిలు ,త్రాగుబోతులు తిరుగుబోతులు పల్లె దవాఖానా ఆవరణను కాస్త చీకటి కార్యకలాపాలకు నిలియంగా మార్చుకొని విందు వినోదాలతో ఎంజాయ్ చేస్తున్నారనేది కూడా బలమైన ఆరోపణలు ఉన్నాయి ఇంత జరుగుతున్న గాని కనీసం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు పర్యవేక్షణ చేసిన పరిస్థితులు లేకపోవడం వల్లనే ఈ తతంగం అంత నడుస్తుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వైద్యులపై చర్యలు తీసుకొని నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందించెందుకు కృషి చేయాలని తాగుబోతులు ఆకతాయిల పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు..
- రైతులు ఆందోళన చెందవద్దు
- యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త :** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి సోమవారం యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరిగిందని తెలిపారు.మన దగ్గర ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. రాబోయే 15 రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ.. గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించా లని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..జిల్లాలో ఎక్కడా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడరాదని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని ఈ సందేశం ఫీల్డ్ లెవల్ లో వెళ్ళాలని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా కొరత ఉంటే తనకు తెలియజేయాలని వెంటనే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెప్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి సునీత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరద పరిస్థితిపై కలెక్టర్ సిసి కెమెరాల సహాయంతో పర్యవేక్షణ

- 24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా
- ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చున్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చున్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు.ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.




# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం మరికొన్ని అవకాశాలు కల్పించాలి

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త:



వీరనారి మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖానాపురం ఆఫీసు నందు సిహెచ్ సత్యవతి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి అలాగే మహిళలకు రిజర్వేషన్ కోట పెంచాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళల కొరకు మరికొన్ని ప్రభుత్వ పథకాలు అలాగే మహిళల రక్షణకై కొత్త చట్టాలు అమలులోకి తీసుకురావాలి కోరారు . మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలతో పాటు విద్యా , వైద్యం , ఉపాధి అవకాశాల లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి . ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రభుత్వం ప్రకటించింది అందులో కూడా మహిళలకు 12 శాతం రిజర్వేషన్ రాజకీయాల్లో పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలి అని అన్నారు . సమాజంలో ఇంట , బయట మహిళ చాలా శక్తివంతంగా పనిచేస్తూ ఆర్థికంగా కుటుంబాల్లో వచ్చే కష్టనష్టాలను ఎదుర్కొంటూ రోజుకు 24 గంటలు పని చేసే మహిళలు కూడా ఉన్నారు . వారిని ఎంతగానో మనం గౌరవించాల్సిన అవసరం ఉంది . అలాగే ఎవరో ఒకరిద్దరు మహిళలు చేసిన తప్పులని అందరి మహిళల మీద వేయకూడదు అని అన్నాడు . అన్ని రంగాల్లో మహిళలు ముందుండేలా ఉపాధి అవకాశాల్లో కూడా ఎక్కువగా అర్హులైన మహిళలకు ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధి అవకాశాల్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఖమ్మం జిల్లాలో నిలువ నీడలేని నిరుపేదల మహిళలు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు వారికి ఇందిరమ్మ ఇండ్లు అవకాశాన్ని కల్పించాలని ఎంక్వైరీ చేసి అర్హులైన వారికి ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్యమణి , వరద లలిత , కటకం లక్ష్మి , కామనాథ అనంత లక్ష్మి , తిప్పర్తి రమ్య , ఇనపనూరి నాగలక్ష్మి , మండల భవాని తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు పండ్లు ,పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త :** ఖమ్మం కు చెందిన అనీఫ్ తల్లి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నాయుడుపేట చర్చిలోని అనాధాశ్రమం లో నివసిస్తున్న అనాధలకు, అంగన్వాడి కేంద్రంలోని పేద తల్లిదండ్రులకు పండ్లు రొట్టెలు నిత్యవసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనీ యాంటీ కరప్షన్ డిస్టిక్ చీట్ కోఆర్డినేటర్ డాక్టర్ తోటకూర అంజమ్మ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గన్న జూ గోవిందమ్మ అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పానీ పూరీ గో బ్యాక్

**- నూతన ఉద్యమ సంస్థ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి**

**- మాదిగ జేఏసీ ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 18:** ఆగస్టు ఇరువై తేదీ న హైధరాబాద్ నడిబొడ్డున బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయుకుడు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి నాయకత్వంలో పానీ పూరీ గో బ్యాక్ అనే నినాదంతో రాష్ట్రం లో మరో తెలంగాణ ఆస్తిత్వ ఉద్యమ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. బతుకు దెరువుకోసం తెలంగాణ కు వచ్చి ఆర్థిక పరిపుష్టి సాధించి, బరితెగించి దాడులకు దిగుతున్న ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ, జరుగుతున్న ఈ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న తెలంగాణ వర్తక సంఘం మరియు స్థానిక వ్యాపారులు, ప్రజా సంఘాల నాయుకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ వాది గద్దల నాగేశ్వరరావు తెలిపారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**- అశ్వాపురం తహసిల్దార్ మణిధర్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 18 :**



భారీ వర్షాల నేపథ్యంలో అశ్వాపురం మండలం లో వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ ప్రజలకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. గోదావరి ప్రాంతంలో, పొంగి ప్రవహిస్తున్న చెరువులు, నీటి కుంటల వద్ద, వాగుల్లో చేపలు పట్టేందుకు ఎవరు వెళ్ళవద్దని సూచనలు చేశారు. ముఖ్యంగా తుమ్మల చెరువు కు వరద వెళ్ళే. ఇసుకవాగు లోతువాగు ప్రవాహాల దగ్గరకు ఎవరూ వెళ్ళొద్దన్నారు. పశువుల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఇబ్బందులు ఎదురైన అధికారులకు సమాచారం అందించాలన్నారు.

## విస్తారంగా కురుస్తున్న వానలు

**- అలుగులేక్కి పారుతున్న చెరువులు**

**- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- మండల అధికారులు**





**పినపాక ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోనితో మండల వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండల పరిధిలో చెరువులన్నీ అలుగులెక్కి పారుతున్నాయి. వాగులు, కాలువలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ముందస్తు చర్యలలో భాగంగా ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక ఈ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని చేపల వేటకు గోదారిలోకి వెళ్లవద్దని ముఖ్యంగా యువకులు పిల్లలు చెరువులు కుంటలు కాలువల వద్దకు వెళ్లి రిస్కు తీసుకోవద్దని సూచించారు. తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ మరో రెండు రోజులపాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలు స్థానిక మండల అధికారులకు సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించే క్రమంలో సహకరించాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీల్ శర్మ మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా వరద నీరు చేరి స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే వెంటనే స్థానిక పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులకు గానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. తినపాక ప్రభుత్వ వైద్యులు దుర్గ భవాని మధు జానంపేట ప్రభుత్వ వైద్యులు శృతి మాట్లాడుతూ విషరాలు వ్యాప్తి చెందకుండా ప్రజలు జాగ్రత్త వహించి అనారోగ్య సమస్యలు తలెత్తునట్లయితే అలసత్వం వహించకుండా స్థానిక వైద్య సిబ్బంది సలహాల మేరకు ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి వైద్య సేవలు పొందాలని కోరారు. అదేవిధంగా పిల్లలు వృద్ధులు ప్రతిరోజు కాచి చల్లార్చిన వేడి నీటిని మాత్రమే తాగాలని చల్లని పదార్థాలు తీసుకోవద్దని సూచించారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**- వరద ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి**



**పినపాక ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో పర్యటించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండల పరిధిలోని ఈ బయ్యారం పాత రెడ్డిపాలెం వెంకటరావుపేట సింగిరెడ్డిపల్లి జగ్గారం గ్రామపంచాయతీలోని నూతనంగా 75 లక్షల రూపాయలతో నిర్మించిన 22 సి సి రోడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఆయన తొలితగద న నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులు అధికారులు కృషి చేయాలని సూచించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విపరీతంగా కురుస్తున్న వర్షాలకు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని అధికారులు తీసుకునే జాగ్రత్త చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన చూపించారు. వరద ముంపు గురై ఇలాంటి ఇబ్బంది కలిగిన అధికారులు సూచించిన నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుట్టయ్య, బండారు సాంబ, యువజన నాయకులు కోరస ఆనంద్, తోలేం అర్జున్ ఎంపీడీవో సునీల్ శర్మ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఏపీవో స్వామి మండల అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**కరకగూడెం, ప్రభాతవార్త:** మొగలాయి పాలకుల ఆధిపత్యంపై తిరుగుబాటు చేసిన తెలంగాణ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో గౌడ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు, పెద్దలు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్దార్ సర్వాయి పాపన్న అని పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆత్మగౌరవానికి ప్రతీక మొత్తం తెలంగాణకే గర్వకారణం, అతి సామాన్యమైన జీవితం నుంచి , అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తిగా ఓ కల్లుగీత కార్మికుడు , సైన్యాన్ని సమకూర్చుకుని రాజులనెదిరించి, యుద్ధాలు చేసి, రాజ్యాలను స్థాపించి, పరిపాలించడం చరిత్రలో ఓ అరుదైన విషయం అన్నారు. నాటి సర్వాయి పాపన్న యాదృచ్ఛికంగా జరిగిన ఓ ఘటన నుంచి సొంత సైన్యాన్ని సమకూర్చుకుని మొఘలాయిలను ఎదురించిన మొట్టమొదటి తెలంగాణ రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఆ తర్వాత 33 రాజ్యాలను స్థాపించాడన్నారు. జీవించినన్ని రోజులూ రాజుగానే జీవించాడని అలాంటి అద్భుత వ్యక్తి మన తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.




## ఈ వెతలు ఇంకెన్నాళ్ళు..?

**- గిరిజన గూడేల గోస తీర్చరా**

**- ఎలకలగూడెం మాజీ సర్పంచ్ కలేటి నరసింహారావు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 18:**



స్వాతంత్ర్య వచ్చి 79 సంవత్సరాలు అయినా మా గిరిజన గూడెం ల ప్రజల సమస్యలు తీర్చరా అని ఎలకలగూడెం మాజీ సర్పంచ్ కల్లేటి నరసింహారావు ప్రశ్నించారు. అశ్వాపురం మండలం. ఎలకలగూడెం గ్రామం లోని ఇసుక వాగు ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాలకు ఇసుక వాగు పొంగి పొర్లు తుండటంతో గ్రామస్థులతో కలిసి ఆయన ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఇసుక వాగు తీవ్ర ఉధృతి తో ప్రవహించటం ద్వారా ఎలకలగూడెం. వేములూరు. మనుబోతులపాడు . గ్రామాలకు రాకపోకలు స్థంభిస్తున్నాయని. ఈ ఇసుక వాగు పై బ్రిడ్జి మంజూరు కొరకు స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఉన్నత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని గత 5 సంవత్సరాల క్రితం ఈ వాగులో పడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకున్న పట్టించుకున్న వాళ్ళే లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎలకల గూడెం , వేములూరు, మనుబోతులగూడెం ఈ మూడు గ్రామాల లో పూర్తిగా వంద శాతం నివసించేది గిరిజనులమేనని, ఈ మండలంలో ఉన్న మారుమూల గ్రామాలలో ముఖ్యంగా చెప్పుకోదగినది మనుబోతులగూడెం అని, ఎంతమంది పాలకులు మారినా మా బ్రతుకులు మాత్రం మార్చట్లేదని వాగులు వంకలు పొంగి పొర్లటంతో ప్రాణ నష్టాలు కూడా జరుగుతున్నాయని, మా గిరిజనుల ఓట్లు మాత్రం కావాలి కానీ మా కష్టాలు, నష్టాలు పట్టించుకోలేదని, ఎన్నికలప్పుడు మాత్రమే పాలకులకు మేము గుర్తొస్తామని తరువాత మా గురించి వాకబు చేసిన ప్రజాప్రతినిధులే కరువయ్యారని ఆయన వాపోయారు. ఈ గ్రామం మారుమూల గిరిజన గ్రామం కావడం తో జ్వరాలు, ప్రసవాలు, వ్యవసాయం పనులు చేసే గోందిగూడెం కొత్తూరు, గోందిగూడెం గ్రామాల ప్రజలు, నిత్యం ఈ వాగు దాటాల్సి వస్తుందనీ, ఈ గ్రామాల్లో గిరిజనులు ఎన్ని సార్లు విన్నవించినా ఎవరు స్పందించే పరిస్థితి లేదని, గిరిజన గూడెం ల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, స్థానిక తహశీల్దార్, ఎంపీడీవో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థుల తరుపున వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుర్క నారాయణ , రమేష్, కలేటి గోపాలరావు, బుర్క శ్రీను, కొంద్రు సాంబశివ, సర్వేష్, విజయ్, తాటి శివాజీ, సోడే జస్వంత్, కుంజ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**



**కరకగూడెం, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కరకగూడెం ఎస్సై పి వి ఎన్ రావు కోరారు. మండల ప్రజలందరూ అధికారులు సమైక్యంగా పనిచేసి ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని కోరారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**-తప్పని సరిగా మైకు, కరెంట్‌కు అనుమతి తీసుకోవాలి**

**-మణుగూరు డీఎస్పీ డీఎస్పీ రవీంద్రారెడ్డి**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు18ః**

ఈ నెల 27 నుంచి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని, వినాయక నిమజ్జనం సమయంలో డీజేలకు అనుమతి లేదని మణుగూరు డీఎస్పీ డీఎస్పీ రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. తప్పని సరిగా గణేష్ మండపాల ఏర్పాటు ఉత్సవాల నిర్వాహకుల వివరాలు పోలీసులకు అందజేయాలని అన్నారు. ప్రధానంగా గణేష్ మండపాల నిర్వాహణకు ఉత్సవ కమిటీల సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎవరైన సరే మద్యం సేవించి శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అన్ని మండపాల, కమిటీల వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు. ఆయా కమిటీల ఆధ్వర్యలో వినాయక నిమజ్జనం చేసే విషయాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అందరూ మైకు, విధ్యుత్ శాఖ అనుమతులు సంబంధిత శాఖల ద్వారా పొందాలన్నారు. ప్రజలందరూ ప్రశాతంమైన వాతావరణంలో సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు సీఐ పాటి నాగరాజు, ఎస్సై రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో భారీవర్షం...

**-మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :**

ఎడతెరిపిలేకుండా కురిస్తున్న భారీవర్షాలకు మణుగూరు మండలంలో లోతట్టుప్రాంతాలు జలయమయమయ్యాయి. మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు భారీవర్షం కురిసింది. మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహించి పొంగిపొర్లడంతో రామానుజవరం-పగిడేరు, సాంబాయిగూడె-పగిడేరు గ్రామలకురాకపోకలు నిలిచిపోయాయి, మణుగూరు పట్టణంలోని ప్రధానరహదారిపై వరదనీరు చేరడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందిపడ్డారు. మండలంలోని వాగుల వద్ద ట్రాక్టర్లు అడ్డుపెట్టి పోలీస్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని కాపలాపెట్టారు. మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగరాజు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రావద్దని సూచించారు. మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఓసీ క్వారీల్లోకి వచ్చిన వర్షపు నీటిని



మోటర్ల ద్వారా బయటకు పంపుతున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ప్రజాభిప్రాయసేకరణ

**- పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 ః**

ఈ నెల 20న మణుగూరుఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించనున్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్టేడియం(ఓల్డ్‌స్టోర్స్)ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారుల అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పలు అంశాలపైన చర్చించారు. ఈ ప్రజాభిప్రాయసేకరణకు వచ్చే ప్రజలు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకె అప్పగించాలి

**- ఐ సి డి ఎస్ ను బలోపేతం చేయాలి.**

**- వర్షంలో కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా**



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:**

ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని .పోసన్ ట్రాకర్ యాప్ లో పేస్ క్యాప్చర్ యాప్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డీడబ్ల్యూఓ స్వర్ణలతలేలినా కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ వ్యవస్థ క్రమేణ రద్దు అవుతుందని వారు తెలిపారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సబబు కాదని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీలకు మాత్రమే ఇవ్వాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య తోపాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ విధానాన్ని తక్షణం మార్చుకొని అంగన్వాడీలకే అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను వారికి అప్పగించాలని కోరారు. అలాగే బిఎల్‌ఓ తదితర అదనపు పనులను అప్పగించడం మానివేసి విద్యాబోధన మాత్రమే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వ నిధులను పెంచి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2జి సెల్ ఫోన్లు ఇచ్చి యాప్ లన్ని అందులో చేయమనడం అధికారులు బెదిరించడం సరినది కదనీ అన్నారు పోసన్ ట్రాకర్ పేస్ క్యాప్చర్ యాప్ ను రద్దుచేయాలిను. నాణ్యానాతతో కూడిన 5జీ ఫోన్లు ఇవ్వాలని నెట్ సౌకర్యం ట్యాబులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య అంగన్వాడి జిల్లా నాయకులు విజయ శీలా కళావతి మరియా రాధకుమారీ భానుశ్రీ కృష్ణవేణి హేమలత సారమ్మ పాతిమా శైలజ సావిత్రి వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన ప్రాజెక్టు ప్లానింగ్ డైరెక్టర్

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



ఇల్లందు సింగరేణి ఏరియాలో ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కే. వెంకటేశ్వర్లు, ఎస్టేట్ జి.యం రాధాకృష్ణలు సోమవారం ఇల్లందు ఏరియా లో పర్యటించి జి.యం కార్యాలయం జెకె5, ఓ.సి.లలో పర్యటించారు. ఈ సందర్బంగా వారు జెకె5, ఓ.సి ను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను జీఎం శవి.కృష్ణయ్య ని అడిగి తెలుసుకున్నారు. నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డ్స్ ను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం వి.కృష్ణయ్య కి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజిఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(యఫ్‌ఎ) మధు బాబు, జే.కే 5 మేనేజర్, పులి పుర్ణచందర్, ఇతర ఉన్నత అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలని మంత్రికి వినతి

**ఇల్లందు, అర్బన్, ఆగస్ట్ 18, ప్రభాతవార్త :**



ఇల్లందు సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా జేఏసీ నాయకులు మంత్రికి సమస్యలను వివరిస్తూ ఇల్లందు సింగరేణిలో కార్మికులందరినీ బదులు చేస్తున్నారని, ఇల్లందు మనుగడను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచక 12 సంవత్సరాలు అయిందన్నారు. తక్షణమే వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈనెల 22న ప్రజాభవన్ కు మిమ్మల్ని ఓట్లు వేసి గెలిపించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజా భవన్ లో చర్చించేందుకు రావాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలలో తమ ఆరోగ్యాలు పాడు చేసుకుని ప్రజలకు ఆరోగ్యం అందిస్తున్న మున్సిపల్ కార్మికుల ఎడల, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ప్రతినెలా కార్మికులు జీతాలు తీసుకునేటువంటి పరిస్థితి ఉండటం లేదని, తెలంగాణ రాష్ట్రంలో 20 మున్సిపాలిటీలలో, 96 పాపర్టీ టాక్స్ వసూలు చేసిన కార్మికుల జీతాలు ఇవ్వలేక అధికారులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. మున్సిపాలిటీలో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వమే తీసుకుని ఒకటో తారీకు జీతాలు అందించే విధంగా ముఖ్యమంత్రి గారితో చర్చించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు కొత్తపల్లి రఘు నాయిని కృష్ణ వేముల గురునాథం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో పాపన్నగౌడ్ జయంతి వేడుక

### ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీత రాధాకృష్ణకి ఘన సన్మానం

**దమ్మపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రం దమ్మపేట పానుగంటి సత్యం భవనంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి,పుష్పాంజలి ఘటించి, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి జైజైఅంటూ నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం ఫారెస్ట్ రేంజర్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1680 1720 సంవత్సరాల మధ్య వరంగల్, భువనగిరి,గోల్కొండ కోటలను పరిపాలించిన కాలంలో ప్రజామన్ననా పొందిన రాజు అని, రాజ్యాంగం అమలు గాని రోజుల్లోనే అమలు చేశాడని, భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే తను పరిపాలించిన ప్రాంతాల్లో స్వాతంత్రం తీసుకొచ్చాడని, ప్రజలపై మొగలులు



చేసే అన్యాయాన్ని ఎదుర్కొన్నాడని అన్నారు. పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి బ్రిటిష్ దేశం లండన్ మ్యూజియంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కొలువై ఉందని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలియజేశారు. గౌడ సంఘం నాయకులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఇచ్చిన స్ఫూర్తితో గౌడ్స్ కి రావాల్సిన ప్రభుత్వ పథకాలను గౌడ కులస్తులకు అందేలాగా, అందరి సమిష్టి కృషితో సాధించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం గౌడ కులస్తులకు కల్పించిన మద్యం టెండర్లలో రిజర్వేషన్ సద్వినియోగం చేసుకొని, దమ్మపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాలలోని గౌడ కులస్తులకు కల్లుగీత సభ్యత్వం అమలు చేసే విధంగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ఏజెన్సీలో నివసిస్తున్న గౌడు కులస్తులకు రాజ్యాంగంలో కల్పించిన ఎస్టీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం అభ్యర్థన చేయాలని కోరారు. తదనంతరం నాగుపల్లి గ్రామంలో ఉత్తమ ఉద్యోగ అవార్డు పొందిన నాయుడు రాధాకృష్ణ కి నాగుపల్లి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, పులిచర్ల శోభనాచలం, కందిమళ్ళ రామారావు, పులిచర్ల రామారావు, పడమటి శ్రీను, మారగాని వెంకట్రావు, కందిమళ్ళ పెద్ద శ్రీను, కెవి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, పానుగంటి సుబ్బారావు, పానుగంటి రామారావు, రాజులపాటి చెన్నారావు, మిదతా లక్ష్మీనారాయణ, పానుగంటి మహాలక్ష్మయ్య, చిలుకబత్తుల లక్ష్మణరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, నాయుడు రాధాకృష్ణ, మారగాని నాగేశ్వరరావు, మేకల శ్రీను, కందిమళ్ళ నాగప్రసాద్,శోభనాద్రి, నాయుడు సతీష్, వేణు, శ్రీను, ఆదినారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట ప్రభాతవార్త** గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు అనుమతులు తప్పనిసరి అని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. పోలీస్ వారు రూపొందించిన పోర్టల్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ఆన్లైన్ చేయడం మండపాల నిర్వహణ కు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని తెలిపారు. ఆన్లైన్ సమాచారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి సులభంగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, మంజూరు తర్వాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద పూర్తిగా మండపాల నిర్వాహకులదే బాధ్యత అన్నారు.ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తిచేయాలని గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మండపాలు ఏర్పాటు కోసం స్థల యజమాని సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరని, మండపాల కమిటీ వివరాలు బాధ్యత వహించే వారి ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలనని, మండపాల్లో, శోభయాత్రలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే లను ఏర్పాటు చేయకూడదని మండపం వద్ద 24 గంటలు వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్స్, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు వారు తనిఖీకి వచ్చినప్పుడు సంతకం చేస్తారని మండపం వద్ద ఒక పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనుమానస్పదమైన బ్యాగులు, వస్తువులు,ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అపోహలు నమ్మవద్దని సందేహాలు ఏమైనా ఉంటే దమ్మపేట పోలీస్ అధికారులను లేదా 100 డయల్ చేసి సంప్రదించాలని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సూచించారు.

## బడుగు, బలహీన వర్గాల పోరాట యోధుడు పాపన్న గౌడ్

### పేటలో ఘనంగా సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుక

### వృద్ధులకు పండ్లు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:**



గౌడ జాతి ముద్దుబిడ్డ, బడుగు, బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మనందరికీ ఆదర్శమని గౌడ సంక్షేమ సంఘం, గీత కార్మిక సంఘ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడబజార్‌లలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అశ్వారావుపేట గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సాంబశివరావు గౌడ్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆరేపల్లి సాంబశివరావు గౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్ గౌడ్‌లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని, నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనం రామకృష్ణ, తాళం సూరిబాబు, నాయుడు శ్రీను, మోరల దుర్గారావు, ఆరేపల్లి ముసలయ్య, ఎమ్ వెంకన్న, గోవిందరాజు, భగవన్నారాయణ, నాగరాజు, జగదీష్, శ్రీనివాస్,సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, దుర్గారావు, శివ, వెంకట సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.



## రెస్టారెంట్ ను ప్రారంభించిన అంకత

**దమ్మపేట రూరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో నూతన రెస్టారెంట్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, ఆళ్ల వెంకటేశ్వరరావు, కొనుసోతు రూప్ సింగ్, కొండయ్య, మల్లాది గంగరాజు, బత్తుల నాగబాబు, బాలాజీ, లక్కదాసు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తమై ప్రజల ప్రాణాలు కాపాడాలి

### సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమంలో తాహసీల్దార్ కు వినతి

**కొణిజర్ల ఆగస్టు 18 ప్రభాత వార్త:** అపరిశుభ్రత పారిశుధ్య సమస్యలతో దోమలు విజృంభిస్తుండడంతో మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని, తనికెళ్ల గ్రామంలో ఇద్దరు మహిళలు డెంగ్యూలక్షణాలతో మృత్యువాత పడ్డారని, అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రజల ప్రాణాలు కాపాడాలని సోమవారం మండల కేంద్రంలోని పరిష్కృతిలో భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు,నాయకులతో కలిసి మండల అధికారులకు వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో తనికెళ్ళ గ్రామానికి చెందిన కూసుపూడి హరిత 35 , తద్దే స్వాతి 19, ఇరువురికి డెంగ్యూ వ్యాధి సోకిందని ఖమ్మంలోని ప్రైవేటు వైద్యులు తెలిపారని, బాధితులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రముఖ



ఆసుపత్రిలో చేరి వైద్యం పొందినా కూడా వారిని చిన్న వయసులోనే మృత్యువు వడికి చేరినారని విచారం వ్యక్తం చేశారు. మండలంలో మిగతా అన్ని గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడం , మురుగునీటి నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా విజృంభిస్తూ ప్రజలపై ప్రతాపం చూపెడుతుండడంతో మలేరియా, టైఫాయిడ్ ,డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడి మంచం పడుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, కనీసం గ్రామాల్లో వీధిలైట్లు కూడా లేకపోవడంతో ప్రజలు విషపురుగుల బారిన కూడ పడుతున్నారని విమర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య నిర్వహణ చర్యలు ఫాగింగ్ , బ్లీచింగ్, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయటం వంటి చర్యలు చేపడితేనే గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ,స్వర్ణ రమేష్ , యాస వెంకటేశ్వరరావు , పి వెంకటి, పొట్లపల్లి సీతారాములు , నరసింహ రావు, తోట సీతారాములు గుగులోతు శ్రీను బానోత్ రామయ్య , గుమ్మిడేల్లి సైదారావు తదితరులు పాల్గొన్నారు. సత్వరమే చర్యలు చేపడతాం.. తహసీల్దార్, ఎంపీడీఓ ఈ సందర్భంగా తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య మాట్లాడుతూ అపరిశుభ్రతంగా ఉన్న పారిశుధ్య సమస్యలు,ప్రజలకు జ్వరాలు ప్రబలకుండా ఆయా శాఖల అధికారుల సమన్వయంతో తక్షణమే చర్యలు చేపడతామని, తెలిపారు.

# జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వైద్యురాలు శారద

**కొణిజర్ల ఆగస్టు 18 ప్రభాత వార్త :**

వర్షాకాల ప్రభావంతో జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొనిజర్ల ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు శారద సూచించారు. మండల పరిధిలో గుబ్బ గుర్తి, తనికెళ్ళ గ్రామాలలో సోమవారం కొణిజర్ల, పెద్దగోపతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు శారద, రాధాకృష్ణ ల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా వైద్య శిబిరాల్లో వైద్యులు, సిబ్బంది, 100 మంది రోగులను పరీక్షి ంచి, జ్వరం లక్షణాలున్న కొందరికి రక్త నమూనాలు సేకరించి,డెంగ్యూ తదితర టెస్టులు చేసి, అనుమానం ఉన్న మరికొందరి రక్త నమూనాలను ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల హబ్ కి పంపినారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యురాలు శారద మాట్లాడుతూ వర్షాకాలం ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా,ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ప్రతిరోజు గ్రామాల్లో ఫీవర్ సర్వే చేస్తూ, జ్వరాలు, ఇతర వ్యాధులు సోకకుండా, తీసుకోవాల్సి న జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని, వారితో



పాట ప్రజలు కూడా జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరికైనా జ్వరం, తదితర సీజనల్ వ్యాధులు సోకినట్లు అనుమానం వచ్చినా సరే అదే తగ్గుద్దిలేనని అజాగ్రత్త వహించకుండా, అప్రమత్తమై సంబంధిత ప్రాథమిక వైద్యశాలల వైద్యులను సంప్రదించి తగిన వైద్య చికిత్స పొందుతూ, వారి సూచన సలహాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఎప్పటికప్పుడు మీ మీ చుట్టూ ఉండే పరిసరాలను మురుగునీరు నిల్వ ఉండ కుండా, దోమలు విజృంభించకుండా పరిశుభ్రంగా ఉంచు కుంటూ, దోమల కుట్టకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ, పరిశు భ్రమైన నీరు, ఆహారాన్ని, తీసుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.




## వాతావరణ బులెటిన్, డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

### -కామేపల్లి ఏవో బి.తారా దేవి

**కామేపల్లి, ఆగష్టు 18 ప్రభాత వార్త :**



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,పాత లింగాల,కొమ్మినేపల్లి రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహిస్తున్నట్లు ఏ వో బి.తారా దేవి సోమవారం తెలిపారు. పాత మామిడి తోటల పునరుజ్జీవనం, వాతావరణ బులెటిన్,డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ విని యోగంపై కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలతో పరస్పర సంభాషణ,రైతులకు పలు సూచనలు, అభిప్రాయాలను స్వీకరిస్తారని ఆమె తెలిపారు. మండల పరిధిలోని రైతులు అందరూ పాల్గొని రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయా లని కోరారు. ఈ సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

### -సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు

**కారేపల్లి : ఆగస్టు 18 ప్రభాతవార్త:**



సింగరేణి మండలం పేరేపల్లి డబల్ బెడ్ రూమ్ వాసులను వరద ముంపు నుంచి కాపాడటానికి ప్రభుత్వ శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం పేరేపల్లి లో వరద ముంపుకు గురైన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదొచ్చినప్పుడల్లా కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు వచ్చినప్పుడల్లా తాత్కాలిక పునారవాసం తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో బుగ్గ వాగు మంపు నుంచి రక్షణ కు రక్షణ గోడ కడతామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు చిత్త శుద్ధిగా పనిచేయటం లేదన్నారు. పేరేపల్లి మాదారం మధ్య బుగ్గ వాగు పై హైలెవెల్ వంతెన నిర్మించకపోవటంతో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయి ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటితుడుపుగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి పర్యటనలు చేసి హామీలు ఇవ్వటం కాదని పరిష్కానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నేషనల్ కన్వెన్షన్ సదస్సులో రాజ్యాంగ గ్రంథాన్ని అందుకున్న జర్నలిస్ట్ బాబురావు

**కొణిజర్ల ఆగస్టు 18 ప్రభాత వార్త:**



హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన నేషనల్ కన్వెన్షన్ రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో సీనియర్ జర్నలిస్ట్,జాతీయ అవార్డుల గ్రహీత ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావుకు నేషనల్ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదగా భారత రాజ్యాంగ గ్రంథాన్ని సోమవారం అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగులు ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రముఖ జర్నలిస్టు బాబురావు టీం లీడర్ గా వ్యవహరించి సదస్సు జయప్రదంలో కృషి చేయడంతో అభినందించినటువంటి జాతీయ నేతలు ఏఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగ గ్రంథాన్ని అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తమకు గొప్ప మహానుభావుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని జాతీయ నేషనల్ సదస్సులో ప్రముఖులు ద్వారా నాకు బహుకరణగా అందించటం చాలా సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కే మహేప్రాజ్,టీం లీడర్ జూగుంట్ల శ్రీనివాసరావు తో పాటు పలువురు నేషనల్ ప్రముఖులు రాష్ట్ర ప్రముఖులు తదితరులు ఉన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం

### -గౌడ్ సంఘం అధ్యక్షులు పొలగాని

**కారేపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త:**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని మండల గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో కీర్తిశేషులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సంఘం నేతలు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సోమవారం ఆయనకు నివాళులర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తామని కారేపల్లి గౌడ సంఘం సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ పాపన్నగౌడ్ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ కొనియాడారు. ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని, అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చీమల దారి సత్యనారాయణ గౌడ్ డొంకల రవీందర్ గౌడ్ పెద్ద గౌడ్ తాళ్లూరు చంద్రయ్య గౌడ్ తాళ్లూరు కోటయ్య తాళ్ల శ్రీను పాసిని నాగేశ్వరరావు గౌడ్ కన్నె శ్రీనివాస్ గౌడ్ గాదె వినోద్ గౌడ్ బోయినపల్లి వెంకట్ గౌడ్ కొనకండ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం

### -కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్

**కామేపల్లి, ఆగష్టు 18 ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారా నికై ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు. అనంతరం తాసిల్దార్ సుధాకర్,ఎంపీడీవో జీ.రవీందర్ మండల స్థాయి అధికారులు,ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తు న్నందున ప్రజలకు అందుబాటులో ఉం డాలని ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. పల్లెల్లో పారిశుద్ధ పనులను చేపట్టాలని అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలని,తాజా ఆహార పదార్థాలను, సురక్షి తమైన నీటిని తీసుకోవాలని కోరా రు. చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తు న్నందున వర్షాలు తగ్గే వరకు వాటి వైపు మత్స్య కార్మికులు,ప్రజలు,ప్రయాణికులు వెళ్ళవద్దని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్ర మంలో మండల పంచాయతీ అధికారి పి.ప్రభాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి,మండల విద్యా శాఖ అధికారి జి.వెంకటేట్,ఏపీఎం మాదా సు వెంకట రామారావు, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యా యులు నెహ్రూ,ఐసిడిఎస్ సూపర్వైజర్ పా రుపల్లి లక్షి ్మ, హెల్త్ సూపర్వైజర్ రాధాకృ ష్ణ,ట్రాన్స్కో లైన్మెన్ ముడిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...

**సత్తుపల్లి ఆగస్టు 18 (ప్రభాతవార్త) :**

తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల బిజెపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆదేశాలు మేరకు సోమవారం భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు బానోతు విజయ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరరాజు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెగువ ధైర్యం ఎందరికో ఆదర్శప్రాయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు



వరస రాంబాబు, సత్తుపల్లి టౌన్ ప్రధాన కార్యదర్శి మంద శివ, ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం,సాయి చంద్ర, తొర్లపాటి శివ యాదవ్,బట్ట శివ సాయి,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతిని జర పట్టించుకోండి సారు

- పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లు
- పట్టించుకోని పంచాయతీ సిబ్బంది
- విషసర్పాలతో భయభ్రాంతులకు గురవుతున్న డబుల్ బెడ్ రూమ్ వాసులు..

**వేంసూర్, ఆగస్టు18, (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన వేంసూర్ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద ఉన్న పల్లె ప్రకృతి వనంలో చెట్లు ఏపుగా పెరిగాయని,వాటిని పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని వాటిని నరికించడం లేదని.చెట్లు దట్టంగా పెరగడం వలన పల్లె ప్రకృతి వనంలో నుండి పాములు, తేళ్లు వంటి అనేక రకాల విషసర్పాలు బయటికి వచ్చి మమ్ముల్ని ఆందోళనగురి చేస్తున్నాయని ,వర్షాకాలం కావడం వలన నీరు నిలిచి అందులోని దోమలు అనేక రకాల




కీటకాల వలన తాము అనారోగ్యం పాలవుతున్నామని, డబుల్ బెడ్ రూమ్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, పంచాయతీలో డబ్బులు లేవని చెప్తున్నారని డబుల్ బెడ్ రూమ్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల క్షేమాన్ని పట్టించుకోవలసిన అధికారులే తమ పట్ల,తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే ఇక తమను పట్టించుకునే నాధుడే లేక డబల్ బెడ్ రూమ్ వాసులు ప్రభాతవార్త ముందు ఆవేదనను తెలియజేసుకున్నారు.

## సింగరేణి కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట...

- వైభవంగా జరిగిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...

**సత్తుపల్లి ఆగస్టు 18 (ప్రభాతవార్త) :**

సత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్, కాళ్లకూరి విరాట్ ఆచార్యుల ఆధ్వర్యంలో బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రయుక్తంగా సోమవారం నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు , సింగరేణి అధికారులు , ప్రజా ప్రతినిధులు , యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు , సోదర సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ దాత వస్త్రాదుల రామచందర్ కనక తార దంపతులు



పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్ సీతారామరాజు, ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు , కోటి, రత్నకుమార్, భాను కమల్ , యూనియన్ నాయకులు తిరుమలరావు, నరేందర్, సందీప్, మురళి, సదానందం, మున్వర్ ఖాన్, కొప్పుల కుమార్, సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**తల్లాడ, ఆగస్టు 18, (ప్రభాతవార్త):**

సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం తల్లాడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు నాసగోని సురేష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు రావుల గోపిగౌడ్, గౌడ సంఘం నాయకులు మొక్కా



బసవయ్య, మొక్కా కృష్ణార్జున్, ముత్యాల సత్యం, కొంగల దాసు, రామకృష్ణ, గుండ్ల రాగా తదితరులు పాల్గొన్నారు.

## తరలుతున్న వినాయక విగ్రహాలు

**కల్లూరు, ఆగస్టు 18, (ప్రభాతవార్త):**

కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపం నుంచి వినాయక విగ్రహాలు ముందుగానే కొనుగోలు చేసుకుని తీసుకొని వెళ్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి గత కొద్ది సంవత్సరాలుగా ఇక్కడ నేను ఉంటూ విగ్రహాలను తయారు చేసుకొని జీవనాధారంగా జీవిస్తూ విగ్రహాలను ఆధారంగా చేసుకొని ఆదాయం పొందుతున్నారు. ఒక్కో విగ్రహం సైజును బట్టి అడుగులను బట్టి 15 వేల నుంచి 50 వేల వరకు ధర కు అమ్ముకుంటున్నారు. ఇదే సమయంలో ఎంత ధర అయినా కొనుగోలు చేసేందుకు భక్తులు సిద్ధంగా నగదును చేసుకొని కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు. మరికొందరు అడ్వాన్సుగా ఇచ్చి రసీదును పొందుతున్నారు. ఇదే సమయంలో వారు విగ్రహాల ధరలను పెంచేశారు .ఈ విగ్రహాల కోసం తిరువూరు, తల్లాడ



కల్లూరు, పెనుబల్లి, మండలాల నుంచి వచ్చి కొనుగోలు చేసుకుని తీసుకొని వెళ్తున్నారు. వారం రోజులు ఇంకను ఉన్నా ముందస్తుగా నగదును ఇచ్చి వెళ్తున్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

- బిజెపి నేత పొంగులేటి..

**సత్తుపల్లి ఆగస్టు 18 (ప్రభాతవార్త) :**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ప్రభావం మూలంగా నీటితో నుండి చెరువులు వాగులు, వంకలు , పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల బిజెపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రజలను కోరారు. వర్షాలు ప్రభావం మూలంగా ఎక్కడ చూసినా నీటితో దర్శనమిస్తుండటంతో ప్రజలు ముఖ్యమైన పనులు ఉంటే తప్ప ఈ నాలుగు రోజులు ఇళ్లలో నుంచి బయటికి రావద్దని సుధాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ వర్షాలు మూలంగా పొలాల్లోకి వెళ్లే రైతులు వరి మళ్ల లో నీటితో నిండి ప్రమాద బరితంగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అటువైపుగా వెళ్లొద్దని ఆయన సూచిస్తున్నారు. పొలాల్లో, ఇళ్ల వద్ద, ఉన్న విద్యుత్ స్తంభాలు సైతం వర్షాలకు తడిసి ఉండటం వలన వాటి కూడా తాగకుండా దూరంగా ఉండాలని, వర్షాల వల్ల స్తంభాలకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్న కారణంగావీటిని తాకితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పొంగులేటి ప్రజలకు సూచించారు. గోడలు తడిసి విద్యుత్తు చిచ్చు బోర్డులో కరెంటు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా వీటి విషయం లో కూడా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. వర్షాలు వల్ల పిడుగులు పడే అవకాశాలు ఉన్న దృష్ట్యా చెట్లు వద్దకు బయట ప్రదేశాల్లో తిరగవద్దని, చెరువులో వాగులు నిండి ఉండటం వల్ల ఈత పేరుతో యువకులు వెళ్ళవద్దని పొంగులేటి సూచించారు. వర్షాల కారణంగా ఇబ్బందులు గురైన ప్రజలకు బిజెపి సైన్యం సిద్ధంగా ఉండి సహాయ సహకారాలు అందించాలని పొంగులేటి కార్యకర్తలకు అభిమానులకు సూచించారు. వర్షాలు కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం ప్రయాణాలు విరమించుకోవాలని, అత్యవసర అనుకుంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని పొంగులేటి ప్రజలకు సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలను సైతం ఇళ్లల్లో నుంచి బయటకు పంప వద్దని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి బయట పడవచ్చు అని ఆయన కోరుతున్నారు.

## ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**తల్లాడ, ఆగస్టు 18, (ప్రభాతవార్త):**

ఆశ వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామాల్లో ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారని, ప్రభుత్వం ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయిస్తుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దశలవారీ పోరాటానికి సన్నద్ధమవుతున్నారని ఈ సందర్భంగా నేడు జరిగే ధర్నాకు మండల ప్రజల మద్దతు ఉండాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్ల రాణి, నీలిమ, ఎం కృష్ణకుమారి, ఎం ధనలక్ష్మి, దేవకరణ, ఉమా, జ్యోతి, పి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యూరియాను వెంటనే సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపియం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్



నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు పండిస్తున్న పంటలకు అవసరమైన యూరియా కొరతను నివారించి వెంటనే సరఫరా చేయాలని సిపియం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపియం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవన్ ) నందు పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం ఆ పార్టీ నాయకురాలు బలుసు ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా వ్యవసాయ సీజన్ ప్రారంభమై ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రణాళిక బద్ధంగా ముందస్తుగా ఎరువులను సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు రైతుల అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయకపోవడంతో పాటు ఉన్న కొద్దిపాటి ఎరువులను సైతం డీలర్లు బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత సృష్టించడంతో రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారని ఆయన అన్నారు. కృత్రిమ కొరత వలన గత్యంతరం లేక బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు రైతులు ఎరువులను కొనుగోలు చేస్తూ అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని ఆయన చెప్పారు. రైతుల డిమాండ్ మేరకు ప్రభుత్వం ఎరువులను సరఫరా చేయకపోవడంతో సకాలంలో పంటలకు సరిపడా పోషకాలు అందక పంట దిగుబడులు సైతం తగ్గిపోతున్నాయన్నారు. వ్యవసాయ సాగు పట్ల ప్రభుత్వాలకు సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులకు శాపంగా మారుతుందన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నేలకొండపల్లి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లడంతో ఆయకట్టు కింద సాగుచేసిన వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నీట మునిగిన పంట పొలాలలో అధికారులతో సర్వే చేయించి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత యాసంగిలో రైతులు విక్రయించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల పెండింగ్ బోనస్ తక్షణమే అందించాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక సిపియం పార్టీ కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శనగా నినాదాలు చేస్తూ స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని కొంతసేపు ధర్నా నిర్వహించారు. యూరియా కొరతను వెంటనే నివారించాలని, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500లు బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్ బషీరుద్దీన్, నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కేవి. రామిరెడ్డి, మండల సిపియం నాయకులు భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, దుగ్గి నరసింహారావు, కె.వి చారి, పోతనబోయిన పెరుమాళ్ళు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త): అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం పైనంపల్లి, చెరువుమాదారం గ్రామలలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మాల్లే బోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు కొం హర్షవర్ధన్, బిజెపి ఓబిసి మోర్చా మండల కన్వీనర్ పిట్టల సూరిబాబు, నేలకొండపల్లి బూత్ అధ్యక్షుడు వేణుబాబు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ యర్రయ్య కు ఘన సన్మానం

నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త ):ఉత్తమ ఎంపీడీవో అవార్డు గ్రహీత నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్యను సోమవారం పలువురు ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యం.యర్రయ్యకు మూటాపురం పిఎసిఎస్ సొసైటీ మాజీ డైరెక్టర్ , పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు శాలువా కప్పి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. మండలంను అన్ని రంగాలలో ఆదర్శంగా పాలన సాగించేలా చర్యలు తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, చావా కృష్ణమూర్తి, బాగం ప్రభాకర రావు, భాగం హనుమంతరావు, గుగులోత్ వంటి, భూక్యా లక్ష్మణ్, టీడీపీ నాయకులు భాగం మురళీ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండల తాహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్యను నేలకొండపల్లి మండల తాహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు,ఎంఈఓ. బి. చలపతిరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## గ్రేషితకు నగదు ప్రోత్సాహకం అందజేత

నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో మండల ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని గ్రేషితకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నగదు ప్రోత్సాహక బహుమతిని నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య అందజేశారు సదరు విద్యార్ధిని అధికారులు అభినందించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి బి. చలపతిరావు మాతృమూర్తి బాలిన శాంతమ్మ జ్ఞాపకార్థం ప్రతీ ఏటా మండల స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తారు. ఈ ఏడాది మండల ప్రథమ ర్యాంకు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థిని గ్రేషిత కు రూ.10,116 లు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ కార్యక్రమం నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, సీఆర్పీలు ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు సోమవారం నేలకొండపల్లి నందు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం కు పలువురు గౌడ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ రాష్ట్ర నాయకులు కాసాని నాగేశ్వరావు,గౌడ సంఘం జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల సత్యనారాయణ, అనంతు సత్యనారాయణ, పొన్నగాని రాంభాస్కర్ ,చింతలపాటి భాస్కర్ ,బండి పుష్పలత ,జెర్రిపోతుల అంజని, ఎడవల్లి హుస్సేన్ ,కాసాని సతీష్, ఎడవెల్లి వీరస్వామి, మక్తాల రామకృష్ణ, ఎడవల్లి నాగరాజు గుండు మహేష్, గుండు శీను, కట్టుకోల కృష్ణ , కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా

### రాబోవు భవిష్యత్తు యువతరానిదే : దండి





ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త : గెలుపు అవకాశాలను అధ్యయనం చేసుకుంటూ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా పిలుపునిచ్చారు. సోమవారం పల్లెగూడెం గ్రామంలో ఖమ్మం రూరల్ మండలం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు , సానుభూతిపరులకు రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నువ్వుల మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మోలానా మాట్లాడుతూ... ఎదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీకి బలమైన కేంద్రాలు అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఎన్నికలలో గల మన కీలక భూమిక ను ప్రజల్లోకి వెళ్లేలా దిశా నిర్దేశం చేశారు.కలిసివచ్చే అంశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎర్రజెండా రెపరెపలాడేందుకు ప్రతి కార్యకర్త సైనికుల కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... మున్ముందు యువతరం సిపిఐ లో కీలక భూమిక పోషించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సైతం ఈ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు. అందుకు అనుగుణంగానే ఈ ప్రాంత పరిధిలోని యువతను నాయకత్వ దిశగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేలా విస్తరణ వైపు ప్రయత్నం చేయాలని గ్రామ నాయకత్వానికి సూచించారు. . జిల్లా పార్టీ నుంచి ఇందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పార్టీ గుర్తించిన ఎంపీటీసీ స్థానాలలో గెలుపు దిశగా చర్చించారు. ఆయా పరిధిలలో శాఖ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అలాగే ఎదురవుతున్న రాజకీయ ప్రతికూల పరిస్థితులపై కులం కుశంగా సభకు కౌన్సిల్ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు లింగ వెంకట నారాయణ ఎడ్లపల్లి శంకరయ్య పగిళ్ల వీరభద్రం వెంపటి సురేందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు సీతామాలక్ష్మి , సిపిఐ సీనియర్ నాయకుడు తేలపూడి కిషన్ రావు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శి బానోతు రామ్మూర్తి ,కళింగ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 'మల్లేపల్లి'లో సమస్యలను పరిష్కరించండి..

### ఎంపీడీవో, కార్యదర్శికి వినతి చేసిన సీపీఎం



కూసుమంచి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రామచంద్రరావు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో సైడ్ కాలవలు మురుగు నీరంతా రోడ్లపైకి రావటంతో గ్రామస్తులు తీవ్ర సిబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగ్గా వెలగటం లేదని, విద్యుత్ సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని, దీంతో ఇండ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులు కాలుపోవడం జరుగుతుందని, గ్రామంలో ఇండ్లలోని చెత్తను సేకరించ డంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రోడ్లపై చెత్తను పెంటదిబ్బలుగా పోస్తున్నారని, దీంతో గ్రామంలో రోడ్ల వెంబడి విపరీతంగా చెత్త పేరుకుపోయిందని, శుభ్రం చేయడం లేదని, గ్రామంలో చెత్త ట్రాక్టర్ కూడా తిరగడం లేదన్నారు.గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఆట స్థలాలను శుభ్రపరచడం లేదని వెంటనే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆట స్థలంలో శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి దీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

**భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...**

**లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం..**

**బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..**

**పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

చంద్రుగొండ ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగాఅర్హత కలిగిన ప్రతి అర్హునికి అందజేస్తోంది. అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు



పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షి స్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ. . ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ , మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ మరియు శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మండల పార్టీ నాయకులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా ననీ, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు18 ప్రభాతవార్త**

మున్సిపల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంప్లైంట్/గ్రీవెన్స్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని , గ్రీవెన్స్ బాక్స్ లో ప్రతి రోజు పౌరులు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించే వీలుండేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడ్డాయి. బాక్స్ ను మున్సిపల్ కమిషనర్ సమక్షంలో ఓపెన్ చేసి, అందిన అర్జీలు/ఫిర్యాదుల సంఖ్యను . కమిషనర్ పరిశీలించారు. అనంతరం, ఆ అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు పంపిస్తూ, వాటి పరిష్కారం కోసం తగిన సూచనలు ఇస్తున్నారు. ఇకపై పౌరుల నుండి అందిన ప్రతి అర్జీ పరిష్కారం అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత , అందుకు అనుగుణంగా పారదర్శకంగా ఈ వ్యవస్థను అమలు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గారు తెలిపారు.

# ఎంవీటీసీలో స్ట్రక్చర్ ట్రైనింగ్ ఫర్ ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్

## - ప్రారంభించిన ఏరియా జీఎం శాలెంరాజు

**రుద్రంపూర్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:**




కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎంవిటీసీలో స్ట్రక్చర్ ట్రైనింగ్ ఫర్ ఫ్రంట్లైన్ సూపర్వైజర్స్ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రారంభించారు. ప్రతి సంవత్సరకు ఒక్కసారి నిర్వహించే స్ట్రక్చర్ ట్రైనింగ్ ఫర్ ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రారంభించి మాట్లాడారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమము ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు 12 రోజుల వరకు జరుగునని ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని సున్న ఆక్సిడెంట్ (ఎటువంటి ఆక్సిడెంట్ లేకుండా) కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణాకు సహకరించవలసిందిగా ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిలో 103 శాతంతో బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని అందుకు ప్రధాన పాత్రను పోషిస్తూ, సహకరించిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్) వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇదే స్పూర్తితో మిగిలిన నెలలలో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. మరి ముఖ్యంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్‌కు ఎస్ఏపీ (సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్)/ సీవోపీ (కోడ్ ఒఫ్ ప్రాక్టీస్) లను తప్పక పాటించాలని, వారి దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగికి తెలియజేస్తూ, రక్షణ సూత్రాలను తప్పక పాటించేలా చర్యలు తీసుకుంటూ ఎటువంటి ఆక్సిడెంట్ జరుగకుండా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సహకరించవలసిందిగా హాజరైన సూపర్వైజర్స్ ఆదేశిస్తూ, మీ దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగికి ఈ విషయాన్నితెలిసేలా, తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ. టు జి.యం జీ.వి. కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఇంచార్జ్ ఏరియా ఇంజెనీర్ ఐ.వి.ఎస్.బి లక్ష్మణ మూర్తి, ఎం.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఎం.వి.టి.సి స్టాఫ్, శిక్షణకు వచ్చిన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**రుద్రంపూర్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:**



అత్యంత వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంసత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ అయ్యగారు ఆధ్వర్యంలో కాళ్లకూరి విరాట్ ఆచార్య బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు , సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు, సోదర సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ దాత వస్త్రాదుల రామచందర్ కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్ సీతారామరాజు , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , రత్నకుమార్ , భాను కమల్ , యూనియన్ నాయకులు తిరుమలరావు , నరేందర్ , సందీప్ , మురళి , సదానందం , మున్వర్ ఖాన్ , కొప్పుల కుమార్ , సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఏఐటీయూసీ సమావేశం

**రుద్రంపూర్, ఆగస్టు 18 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా రామవరం సివిల్ డిపార్మెంట్‌లో గుర్తింపు సంఘం ఎఐటియుసి కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ జీ.వీరాస్వామి సమావేశం నిర్వహించారు.సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై సమావేశంగుర్తింపు సంఘం ఎఐటియుసి కొత్తగూడెం ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్న ఆయన మొట్టమొదట రామవరం సివిల్ డిపార్మెంట్ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద సోమవారం ఉదయం సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం జి వీరాస్వామి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగిన దేశ వ్యాప్త సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేసిన మీకు ధన్యవాదాలు కానీ నో వర్క్ నో వేజెస్ పై పెనాల్టీ పడకుండా గుర్తింప సంఘం ఎఐటియుసి నాయకులు డైరెక్టర్ (ఫా)గారితో మాట్లాడి పెనాల్టీ పడకుండా రద్దు చేశాం అని వివరించారు దీనిని కాంట్రాక్ట్ కార్మికులు గమనించాలి అని అన్నారు, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులు కు వెంటనే దిలీశినీ లెక్కలు చూసి బుక్ నీ అప్డేట్ చేసి వారికి ఇవ్వాలని కోరారు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు కూడా పర్మనెంట్ కార్మికులతో సమానంగా సింగరేణి సంస్థ లాభాలు రావడానికి వారు కూడా దీంట్లో భాగమే కాబట్టి వారికి యూనిఫాం సదుపాయం కల్పించాలి అని వాటిని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసి ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి రెండు జతలు యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా పలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై త్వరలోనే డిజిఎం(సివిల్) ని కలిసి మెమొరాండం ఇచ్చి సమస్యలు పై పోరాడి పరిష్కరిస్తాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ వీరాస్వామి, సివిల్ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్ సివిల్ డిపార్మెంట్ బాధ్యులు పిట్టల రామచందర్, సివిల్ సూపర్వైజర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురు విద్యుత్ శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

**పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ మాన్ షేక్ మహబూబ్ అలీ, అసిస్టెంట్ లైన్ మ్యాన్ ఎస్ కే యాకూబ్ లు తమ విధులతో పాటు ప్రజలకు అవసరమైనప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా సేవలందిస్తున్నందుకు గాను ఇరువురికి సోమవారం తన కార్యాలయంలో తహశీల్దార్ ఎస్ వి నారాయణ మూర్తి ప్రశంసా పత్రాలను అందజేశారు. అధిక వర్షాలతో తడుచు విద్యుతు అంతరాయం ఏర్పడుతున్న సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి మరమ్మతులు చేసి విద్యుత్కు అంతరాయం లేకుండా పనిచేస్తున్నారని వీరిని ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ పెనుబల్లి అసిస్టెంట్ ఇంజనీర్, జి. రవితేజ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వంగిపోయిన పోల్ స్థానంలో కొత్త పోల్ ఏర్పాటు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 18 - ప్రభాతవార్త:**



శ్రీనగర్ పంచాయతీ ఇందిరానగర్ భద్రకాళి ఆలయం వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ఫోల్ వంగి పోయి వైర్ల్ ఇండ్ల మీదకు వంగి అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని తెలియడం తో శ్రీనగర్ మాజీ తాజా ఎంపీటీసీ అక్కడికి వెళ్లి చూసి సమస్యను ఎలక్ట్రికల్ దీ ని గారికి వివరించారు దీ ని గారు వెంటనే స్పందించి నాలుగు రోజుల్లోనే ఫోల్ ఏపించారు శ్రీనగర్ పంచాయతీ ప్రజలు మరియు యూత్ పిల్లలు మాట్లాడుతూ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఉండి సమస్యలు తీర్చే విధంగా చేసే ఎంపీటీసీ కొల్లు పద్మకు ప్రత్యేకంగా ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిని అక్రమిస్తే చట్ట పరమైన చర్యలు

## -మణుగూరు తహసీల్ధార్ అద్దంకి నరేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :**



మణుగూరు రెవెన్యూ గ్రామం ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 138లో విస్తీర్ణం 28 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంకు కేటాయించినట్లు ఎవరైన ఈ భూమిని అక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్ధార్ అద్దంకి నరేష్ అన్నారు. ఆయన సోమవారం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంకు కేటాయించి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు పెట్టి ఇట్టి స్థలం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

**పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను స్థానిక విఎం బంజర్ ఎస్బిఐ బ్యాంక్ కు ఎదురుగా ఉన్న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అధ్యక్షతన సభ జరిగింది. ముందుగా బహుజనుల సంకేతికంగా జెండా ఆవిష్కరణ విగ్రహ దాత, నిర్మాణ కమిటీ సభ్యులు వేముల నరసింహారావు, ఎస్సీ, ఉద్యోగ సంఘాల రిటైర్డ్ సంఘ నాయకులు టి రాజేశ్వరరావు చేతుల మీదగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి కమిటీ సభ్యులు వంగా గిరిజాపతి, మల్లెల శ్రీనివాసరావు, బజ్జూరి నాగేశ్వరరావు, పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వేముల కృష్ణయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు ఈడా కమలాకర్ రావు, బహుజన, రాజకీయపక్ష నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు, వేముల రవికుమార్, వంగ దామోదర్, మాలోత్ రాధాకృష్ణ, మంగు నాయక్, చలమాల నరసింహారావు, కాకా వెంకటేశ్వరరావు, జిల్లెల్ల ప్రసాద్, జిల్లెల్ల శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు, కొలికపోగు వెంకటేశ్వరరావు, మేక తొట్టి కాంతయ్య, షేక్ అబ్దుల్లా, పంతంగి వెంకటేశ్వరరావు, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, వంగా వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, పానుగళ్ళ కేశవులు, దొంతు మాధవ, దేశిని మాధవరావు, బండి వెంకటేశ్వర్లు, వేముల చిన్న బాబురావు, వంగా నిరంజన్, చిట్టి మోదులు కృష్ణ, మల్లెల్ల సతీష్, డెంకి వెంకటేశ్వరరావు, బెజవాడ నరసింహస్వామి, బండి రాఘవులు, వంగ రాంబాబు వెంకటరావు, పుల్లారావు, వాక మధు, వంగ చెన్నారావు, వంగా రాములు, గ్రామ పెద్దలు, బహుజన నాయకులు అందరూ పూలదండలేసి ఘనంగా నివాళులు అర్పించారు.